నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 7 నవంబర్ 2023 : పేజీలు 11


## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** 9న రాయచోటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లును వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం,మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, డిఎస్పి మహబూబ్ బాష, ఆర్ అండ్ బి,మున్సిపల్ అధికారు లుతో కలసి వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ నెల 9వ తేదీన శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం కుమారుని వివాహ రిసెప్షన్ రాయచోటి పట్టణంలోని అభికళ్యాణ మండపంలోనూ, మరియు మాసాపేటకు చెందిన కీశే జిఎం డి రఫీ సోదరుని కుమార్తె వివాహం పట్టణంలోని రాజధాని కళ్యాణ మండపంలో జరగనున్నాయి. ఈ వివాహ కార్యక్రమాలుకు సిఎం జగన్ హాజరై నూతన వధూవరులకు మిగతా 2లో

## 9, 10 తేదీల్లో జిల్లాలో సీఎం పర్యటన

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**



**కడప బ్యూరో, మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 9, 10న రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా సోమవారం కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ లో ముందస్తు ఏర్పాట్లపై.. ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసి జి.గణేష్ కుమార్, నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్, పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి.. లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9, 10న రెండు రోజులు పులివెందుల, ఇడుపులపాయ లలో ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంది. ఈక్రమంలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్అండ్బి అధికారులు మిగతా 2లో




## నిర్లక్ష్యానికి నిలువుటద్దం...

## ఆర్టీసీ ఏయన్ఎల్ పార్సిల్ సర్వీస్

**-సామాగ్రికి కరువైన భద్రత - ఫిర్యాదు చేయని బాధిలు కోకొల్లలు**

**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రయాణికుల పార్సల్ సర్వీసులకు భద్రత మరియు నమ్మకానికి సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసినటువంటి సంఘటన పులివెందుల పార్సెల్ సర్వీసులో చేసుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే పులివెందుల నుండి అనంతపురానికి పార్సల్ సర్వీసులో భాగంగా కొన్ని వస్తువులను తినుబండారా లను పూర్తి భద్రతతో ప్యాకింగ్ నిర్వహించి పులివెందుల ఏఎన్ఎల్ సర్వీస్ లో వాటి వివరాలను తెలియజేసి బుకింగ్ చేయగా పార్సల్ అందాల్సినటువంటి వ్యక్తికి చేరేలోపు అభి సగం సగం వస్తువులుగా నే బాక్సులు ఓపెన్ చేసి ఉండడం పట్ల అనంతపురంలో తీసుకోవలసినటువంటి వ్యక్తి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ ఏఎన్ఎల్ సర్వీసును వివరణ కోరగా.. ఈ విషయం మాకు ఏమి సంబంధం లేదు అని బుకింగ్ చేసినటువంటి పులివెందుల లోనే అడగవలెనని నిర్లక్ష్య మిగతా 2లో








పులివెందులలో బుకింగ్ సమయంలో ప్యాకింగ్ చేసిన దృశ్యం, గమ్యస్థానంలో పైవిధంగా ఉన్న బాక్స్

## జగనన్న ఆరోగ్య సురక్ష రెఫరెల్ కేసులకు నాణ్యమైన వైద్యసేవలు

**-కలెక్టర్ గిరీష పి.ఎస్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెఫరెల్ కేసులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ గిరీష పి.ఎస్ వైద్యాధికారులను ఆదేశిం చారు. సోమవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, ఏపి నీడ్స్ జగన్ అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్లోని మినీ విసి హాల్ నుంచి కలెక్టరు గిరీష పి.ఎస్, డిఆర్ఓ సత్యనారాయణ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద రెఫరెల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన జగనన్న సురక్ష ఆరోగ్య కేంద్రాలను బాగా నిర్వహించారు. ఇంకను నిర్వహించనున్న శిబిరాలను కూడా సజావుగా నిర్వహించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో జిజిహెచ్, ఎంపానల్ అయిన ఆసుపత్రులకు రెఫరెల్స్ చేసిన కేసులను దగ్గరుండి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించి, మందులను ఉచితంగా అందించడం, ప్రభుత్వ ఆరోగ్య ఆసరా అందించడం చేయా లన్నారు. రెఫరెల్స్ కేసులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని, ఆసుపత్రులకు వెళ్లిన వారికి నాణ్యత కలిగిన చికిత్స అందిస్తున్నారా లేదా అనేది పరిశీలించాలన్నారు. ఎలాంటి రాజీ లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రెఫరెల్స్ కేసులపై డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రభుత్వ మెడకల్ కళాశాల ప్రిన్సిపల్ లు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రతి మనిషి యొక్క ఆరోగ్య సమాచారంపై ఏఎన్ఎం, సిహెచ్ఓలకు సమగ్రమైన అవగాహన ఉండాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ పరిధిలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, స్టాఫ్నర్స్లు, ఏఎన్ఎంలు,సిబ్బందిని మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని ఆదేశించారు. టీబి కేసులు జీరో కావాలని, జిల్లాలో ఒక కేసు ఉండకుండా చూసేందుకు అవసరమైన యాక్షన్ ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఎంహెచ్ఓ డాక్టర్ కే కొండయ్య డి సి హెచ్ ఎస్ డేవిడ్ సుకుమార్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలి

**-బాణసంచా భద్రత నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్**



**కడపబ్యూరో, మేజర్న్యూస్:** ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా అన్ని జాగ్రత్త లు పాటిస్తూ దీపావళి పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందంగా ఆహ్లాదకరంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్రూమ్హాలులో దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు.. తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ గణేష్కుమార్, కడప నగరకమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్, జి.ఎస్.టి జాయింట్ కమిషనర్ కల్పన, ట్రైనీ మిగతా 2లో

సూర్య www.suryaa.com
మంగళవారం
7 నవంబర్ 2023

## చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**బాలాజీ హైస్కూల్ నందు కరస్పాండెంట్ రవీంద్రనాథ్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర, డేవిడ్ రాజ్‌లు చెకుముకి సైన్ సంబరాలు పోస్టర్ల్ విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ శాస్త్రీయంగా ఉండే విధంగా అలాగే జనరల్ నాలెడ్జ్ పెంపొందే విధంగా ఈపరీక్ష ఉంటుంది విద్యార్థులలో శాస్త్రీయతను పెంచే విధముగా ఉంటుంది ఈ పరీక్ష. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు చెకుముకి లాంటి సైన్స్ పరీక్ష రాయడం వల్ల విద్యార్థులకు మేధస్సు మెరుగుపడుతుంది. ఈ పరీక్ష పాఠశాల స్థాయి 10వ తేదీ నవంబర్. 30 వ తేదీ మండల స్థాయి. డిసెంబర్ 17న జిల్లా స్థాయి. జనవరి 27,28 రాష్ట్రస్థాయి ఉంటాయి. మండలస్థాయి జిల్లా స్థాయిలలో పాల్గొన్న వారికి బహుమతులు మెడల్స్ ఇవ్వబడును. ఈ పోస్టర్ ఆవిష్కరణలో హిందీ పండిట్ కసింలు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పయాత్ర ఓ చారిత్రాత్మక ఘట్టం

**- మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా కితాబు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చరిత్ర తిరగ రాయడానికి పునాది పడిన ప్రజా సంకల్ప యాత్రకు అరేళ్లు పూర్తి చేసుకోవడంతో సోమవారం మదనపల్లి మండలం తట్టివారి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే నవాజ్ బాషా మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ప్రజా సంకల్ప యాత్రకు పునాది పడి నేటికి ఆరేళ్ళు పూర్తి చేసుకొన్న సందర్బంగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అలాగే కేక్‌కట్‌చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వారికి అండగా ఉండటానికి తలపెట్టిన ప్రజా సంకల్ప యాత్ర అరేళ్లు పూర్తి చేసుకొందని గుర్తు చేశారు.సంక్షేమ పథకాల సారధిగా అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తి ప్రదాతగా,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశానికి ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తున్నారని కొనియాడారు.ప్రజా సంకల్ప యాత్ర నవ శకానికి పునాది పడిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధల దీప వేమారెడ్డి,జేసిఎస్ ఇంచార్జ్ అనంత మునిశేఖర్,కౌన్సిలర్లు ఎస్.వి.రమణ,వెంకట శివారెడ్డి, ఈశ్వర్ నాయక్, రామిశెట్టి శివయ్య,రేణుకమ్మ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరమణ, వైఎస్ఆర్సిపి నాయకులు వెలుగు చంద్ర,బెలే రెడ్డి ప్రసాద్,రఫీక్ అహ్మద్ మరియు వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

**- జనసేన పార్టీ రాష్ట్ర సమితి కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి మరియు రెండు వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట జనసేన పార్టీ రాష్ట్ర సమితి కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి మున్సిపల్ పరిధిలోని బికేపల్లి,అనుపగుట్ట,చంద్ర కాలనీ,మంజునాథ కాలనీ,ఇందిరమ్మ కాలనీల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలైన తాగునీరు,మురుగునీటి కాలువలు,రోడ్లు,వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు.జనం కోసమే జనసేన పాదయాత్రలో ప్రజలు మహేష్ దృష్టికి అనేక సమస్యలు తీసుకురావడంతో వాటిపై స్పందించి గత ఐదు నెలలుగా సబ్ కలెక్టర్,మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్ పర్సన్,వివిధ ప్రభుత్వ అధికారులను కలిసి సమస్యలపై ఎన్నో విధాలుగా పోరాటాలు చేశామన్నారు.రిలే నిరాహార దీక్షల సమయంలో మున్సిపల్ అధికారులు స్పందించి రెండు కోట్ల 85 లక్షలు అంచనాతో రెండు నెలలలోపు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి నేటికీ ఐదు నెలలు కావస్తున్నా ఎలాంటి పురోగతి లేదన్నారు.దీనిపై మున్సిపల్ కార్యాలయం ఎదుట వార్డుల ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఒకటవ పట్టణ పోలీసులు అక్కడికి చేరుకుని మైఫోర్స్ మహేష్, జనసేన నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషనుకి తరలించారు.వీటిపై మైఫోర్స్ మహేష్ స్పందిస్తూ ఒకటి రెండు వార్డులను సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 20 తేదీ నుంచి మున్సిపల్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షకు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకురాలు శోభా,సునీత,పార్టీ నాయకులు ప్రవీణ్,అఫ్సర్సిమి, రమణ,లక్ష్మి,దేవేంద్ర,దాములు పాల్గొన్నారు.



## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**(మొదటి పేజీ తరువాయి)** శుభాకాంక్షలు తెలియచేయనున్నారు. ఈ సందర్భంగా పర్యటనా ఏర్పాట్లును శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. రాజధాని కల్యాణ మండపం వెనుక భాగంలోనే ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణాల పనులును,హెలిప్యాడ్ నుంచి కళ్యాణ మండపాలకు వెళ్లే రహదారుల మరమ్మత్తు పనులపై అధికారులుతో చర్చించారు. వివాహ వేదికల కళ్యాణ మండపాలను పరిశీలించారు అధికారుల సమన్వయంతో సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,ఆర్ అండ్ బి డిఈ వెంకట సుబ్బయ్య, ఏఈ గిరీశ్వర రావు,మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, కౌన్సిలర్లు ఆసీఫ్ అలీఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, షబ్బీర్,జానం రవీంద్ర యాదవ్,నాసీర్, బిసి సెల్ విజయ భాస్కర్, జిఎండి ఇమ్రాన్, ఇర్షాద్, కో ఆప్షన్ హజరత్ ఖాదర్‌వలీ, ఆర్ట్స్ శంకర్,నవాజ్ క్రిష్ పాల్గొన్నారు

## 9, 10 తేదీల్లో జిల్లాలో సీఎం పర్యటన

**(మొదటి పేజీ తరువాయి)**పటిష్టంగా చేపట్టాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో.. కడప, జమ్మలమడుగు, పులివెందుల, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, డ్వామా, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, ఆనంద నాయక్ , సిపివో వెంకట రావు, ఆర్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, జిజిహెచ్ సూపర్ ఇన్‌టెన్ డెంట్ డా.పద్మావతి, ఎల్డిఎం దుర్గాప్రసాద్, వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, బిసి సంక్షేమశాఖ అధికారి బ్రహ్మయ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి నిలువుటద్దం...

**(మొదటి పేజీ తరువాయి)** సమాధానాన్ని చెప్పడం పట్ల వినియోగదారుడు ఆందోళన వ్యక్తం చేయగా పులివెందుల ఏఎన్ఎల్ సర్వీసులో బుకింగ్ చేసుకుని సమయంలోనే పూర్తిగా పార్సల్‌కు సంబంధించినటువంటి వస్తువులను ప్యాకింగ్ సంబంధించి అన్ని రకాలుగా పరిశీలించిన తర్వాతనే పార్సెల్ తీసుకోవడం జరిగిందని అటువంటప్పుడు ఎక్కడ ఏమి జరిగిందో, తెలియలేనటువంటి పరిస్థితులలో వినియోగదారుడు ఏఎన్ఎల్ సర్వీస్ పట్ల అసహనం వ్యక్తం చేస్తూ సరైన ప్రమాణాలు పాటించకుండా వినియోగదారుల నమ్మకాన్ని కోల్పోతున్నటువంటి ఇటువంటి సంఘటనలు ఎన్ని ఉన్నాయో అర్థం కావడం లేదు అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఏది ఏమైనప్పటికీ వినియోగదారుల ఏఎన్ఎల్ సర్వీస్ పట్ల కాస్త అంత జాగ్రత్తగా మరియు సిబ్బంది పట్ల అనుమానాలు రేకిస్తున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. ఈ విషయమై వినియోగదారుడు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.దీనిపై దేపో మేనేజర్ తప్పు జరిగిందని దీనికి సబందించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవో,మండల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ డివిజన్‌లలో బాణసం చా దుకాణదారులకు లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ధ్వని కాలుష్య నియంత్రణకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యలను తప్పక పాటిస్తూ.. సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ ఒక్క బాణసంచా దుకాణం నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే షాపులను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు.ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా బాణసంచా దుకాణాలు నిర్వహిస్తే.. విక్రయదారులపై కేసులు నమోదు చేయాలని సంబందిత మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు.ఆర్డీఓలు వారంలోగా.. అన్ని బాణసంచా తయారీ గోడౌన్లను, స్టాళ్లను పరిశీలించి.. అనుమతులు ఉన్నవాటికి పర్మిషన్లు, పర్మిషన్ ముగిసిన స్టాళ్లకు రెన్యూవల్ చేయించే చర్యలు చేపట్టాలన్నారు. అందుకు సంబంధించి విధివిధానాలను ఇప్పటికే సంబందిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందన్నారు. విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో.. ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీఓలు మధుసూదన్, వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ సాయి ధర్మా రావు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసిల్దార్లు, ఫైర్, రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా వెలిగారం వెంకటేశ్వర ఆచారి

**సుండుపల్లె మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్స్ (వడ్రంగి) అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సుండుపల్లెకు చెందిన వెలిగారం వెంకటేశ్వర్లు ఆచారి నీ నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ రంగబాబు తెలిపారు. ఆదివారం విజయవాడ కళాక్షేత్రంలో రాష్ట్ర కార్పెంటర్స్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి కార్పెంటర్స్ హాజరు కావడం జరిగిందని ఈ సమావేశంలో పలు జిల్లాలకు చెందిన ముఖ్య నేతలకు సమన్వయకర్తలు రాష్ట్ర నాయకులుగా నియామక పత్రాలను అందజేశారు రాష్ట్ర జిల్లా నాయకులుగా ఎన్నిక కాబడిన వారు తమ తమ పరిధిలోని కార్పెంటర్స్ యొక్క సంక్షేమం కోసం పోరాడాలని ప్రతి కార్మికుడి ప్రాథమిక హక్కులను కాపాడాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర ఆచారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులకు ప్రధాన కార్యదర్శి కి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు తనమీద ఉంచిన ఈ బాధ్యతను ప్రతి కార్పెంటర్ యొక్క సమస్యలపై ప్రతినిత్యం పోరాటం చేస్తానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపాటి వెంకట సత్యనారాయణ శరత్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.



## బాబుతో భవిష్యత్తు గ్యారెంటీ విస్తృత ప్రచారం

**వల్లూరు మేజర్ న్యూస్:**పార్టీ ఆదేశాల మేరకు వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఆదిమాయపల్లె గ్రామంలో బాబుతో భవిష్యత్తు గ్యారంటీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, పంచాయతీ 123 బూతు ఇంచార్జి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం సాగింది టిడిపి మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేర్చడం జరుగుతుందన్నారు, చంద్రబాబుతోనే ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో నిమ్మకాయల రమణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, శివప్రసాద్ రెడ్డి, రవిశంకర్ యాదవ్, గోపాల్, తెలుగు యువత అధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి, చిట్టిబాబు, అబ్దుల్ రసూల్, మాధవరెడ్డి, ఓబులేష్ యాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన



**కె.వి. పల్లి మేజర్ న్యూస్:** మండల విద్యా శాఖ కార్యాలయం లో ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులుకు మండల విద్యా శాఖాధికారుల ఆధ్వర్యంలో సోమవారం అవగాహనా సమావేశం నిర్వహించటం జరిగింది. మండల విద్యా శాఖాధికారిరెడ్డి బాషా మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో బాలికలకు బాల్య వివాహాల వలన వచ్చే సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. చిన్న వయసు లోనే వివాహాలను చేసుకోవడం వలన వచ్చే ఆరోగ్య సమస్యలను, మానసిక,ఆర్థిక సమస్యలను గురించివివరించాలని తెలిపారు. చట్టపరంగా కూడా ఈ వివాహాలు నేరమని శిక్షలు వుంటాయని తెలిపారు. 112,1098 లాంటి ఉచిత కాల్ సెంటర్ నంబర్ లపై విరివిగా అవగాహన కల్పించాలని తెలిపారు.రెండవ మండల విద్యాశాఖాధికారి డి.సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు భాద్యతగా విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.ఈ సమావేశం లో మండల హెడ్మాస్టర్ వై.వి.రమణ,ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కంది, మినుము పంటను పరిశీలించిన వైస్ చైర్మన్, ఎమ్మెల్యే



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని పొట్లదుర్తి గ్రామ పొలాలలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్ నాగిరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి మరియు రాష్ట్ర ఉద్యాన సలహాదారులు ప్రసాద్ రెడ్డి, ప్రస్తుత సాగు చేసిన కంది మినుము పంటను పరిశీలించారు. పరిశీలించిన పంటలను చూసి వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ మండలంలో 2600 ఎకరాలలో అక్టోబర్ నెలలో మినుము పంట సాగు చేశారని, ఈ పంట పూర్తిగా వర్షాధారంగా ఉంటుందని, ప్రస్తుతం వర్షాలు పడటం లేదని మరో వారం ఇలానే కొనసాగితే పంట దిగుబడి తగ్గిపోయే పరిస్థితి ఉన్నదని ఆయన తెలిపారు. వర్షా భావన పరిస్థితుల వల్ల ఎండుతున్న ఖరీఫ్ మరియు రబి పంటలను గురించి ముఖ్యమంత్రికి వివరిస్తామని ఆయన తెలిపారు . ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 13000 ఎకరాలలో శనగ పంట సాగు చేయుటకు రసాయన ఎరువులు పంట పొలాలలో విత్తన పంట వేయుటకు సిద్ధంగా ఉందని తెలియజేశారు. స్థానిక రైతులు మినుము పంట కాలువ నీరు సౌకర్యం ఉన్న రైతులు నీరు పారించుటకు ఎకరమునకు 7000 నుంచి 8000 రూపాయలు అదనపు ఖర్చు వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో వర్షం పడితే పూతకు రాణి పంటకు ఒక లీటర్ నీటిలో 10 గ్రాముల 19-19-19 ను, అదే పూతకు వచ్చిన మినుము పంటకు లీటర్ నిటిలో 10 గ్రాములు 30-0-45 ఎరువులను పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

## వాయిద్య కళాశాల ఏర్పాటు చేయాలని ఆర్డిఓకు నాయి బ్రాహ్మణులు వినతి పత్రం



**కడప మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా బ్రాహ్మణులు (వాయిద్యకళాకారులు) చాలామంది ఉన్నారు. కడప నగర పరిసర ప్రాంతాల్లో ఒక ఎకరా స్థలం కేటాయించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగువగడ్డ రంగయ్య, ఉపాధ్యక్షులు వెంకటరత్నం, కోటపాటి రమణ లు సోమవారం ఆర్డిఓ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు తమ తమ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జిల్లా వాయిద్య సంఘం ఆధ్వర్యములో కడప జిల్లాకు సంబంధించి వాయిద్య కళాశాల ఏర్పాటుచేస్తూ అందుకొరకు కడప పరిసరాలలో ఒక ఎకరం స్థలం కేటాయించాలని ఆర్డీవోను కోరమన్నారు కళాశాల ఏర్పాటువలన వాయిద్య వృత్తులయందు శిక్షణ ఏర్పాటు చేసి కళలు అంతరించిపోకుండా తమరు మా యందు దయవుంచి స్థలం కేటాయించవలసిందిగా కడప జిల్లా నాయీబ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘం తరుపున ఆర్డిఓ ను వేడుకోవడం జరిగిందన్నారు.

## బాణాసంచా దుకాణాలకు 24 దరఖాస్తులు..



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం పరిధి లో బాణాసంచా విక్రయాలకు 24 దరఖాస్తులు వచ్చినట్లు ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం ఇంచార్జి అధికారి శివప్ప సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలచెరువు 8, పిటియం-3, బి.కొత్తకోట-5, తంబళ్లపల్లె-3, పెద్దమండ్యం-3, బురకాయలకోట-2 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు ప్రభుత్వ నిబంధనల మేరకు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## మర్రిపాడులో చెట్టు మీద పడిన పిడుగు..

### -పశువుల కాపరి పరిస్థితి విషమం...



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**పశువులు కాపరి పై పిడుగు పడి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్న సంఘటన సోమవారం సాయంత్రం గుర్రంకొండ మండలంలో జరిగింది. ఘటనపై బాధితుని కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంకొండ మండలం, మర్రిపాడుకు చెందిన నవాబ్ జాన్ కొడుకు మహమ్మద్ ఆబిద్(25) రోజు మాదిరిగానే సోమవారం ఊరికి సమీపంలో మహమ్మద్ ఆబీద్ పాడి ఆవులను మేపుకు రావడానికి మర్రిపాడు సమీపానికి వెళ్ళాడు. సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రావడంతో దగ్గర్లోని చెట్టు కిందికి వెళ్లాడు. ఆదే సమయంలో చెట్టుపై పిడుగు పడి అబీద్ 90 శాతం కాలిపోయి అపస్మారకస్థితిలోకి చేరుకున్నాడు. స్థానికులు గుర్తించి వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. వాల్మీకిపురం108 సిబ్బంది మహేష్, సుబ్రహ్మణ్యం మర్రిపాడుకు చేరుకుని బాధితున్ని వాల్మీకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు తెలిపడంతో కుటుంబీకులు ఓ ప్రైవేట్ వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

## మదనపల్లిలో తల్లి బిడ్డలు అదృశ్యం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**తల్లీ బిడ్డ అదృశ్యమైన ఘటన మదనపల్లెలో సోమవారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని కురవంకలో కాపురం ఉంటున్న శివశంకర్ రెడ్డి భార్య లలితమ్మ (42), ఆమె కుమార్తె పోక్షితా రెడ్డి(6) వారం క్రితం లలితా రెడ్డి తండ్రి ఆస్పత్రిలో ఉన్నాడని ఇంట్లో చెప్పి వెళ్లింది. అయితే వారం రోజులు అవుతున్న తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె భర్త శివశంకర్ రెడ్డికి అనుమానం వచ్చి అత్తగారికి ఫోన్ చేయడంతో ఇక్కడికి రాలేదని చెప్పగా అవాక్కయ్యాడు. వెంటనే పలుచోట్ల గాలించారు. ఆచూకీ లభించక పోవడంతో చేసేది లేక సోమవారం స్థానిక ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చిన్న రంగాపురంలో భవిష్యత్తుకు బాబు షూరిటీ కార్యక్రమాలు





**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటి పరిధిలోని చిన్న రంగాపురం గ్రామం నందు "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బీటెక్.రవి తో ఆడుగేద్దాం కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. వాటిలో భాగంగా నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి. రవీంద్రనాథ్ రెడ్డి తో కలిసి పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్.మహబూబ్ భాషా. ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,వారి కష్టాలను తెలుసుకుంటు, వైకాపా రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని ఇంచార్జ్ అభ్యర్థించడం జరిగింది.కార్యక్రమం అనంతరం సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన సతీమణి అయినటువంటి దేవమ్మా మరియు వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిచడం జరిగింది. కార్యక్రమంలో తూగుట్ల.మధుసూదన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్.ఖాసీం వల్లి,నల్లగారి.భాస్కర్ రెడ్డి,తూగుట్ల. కొరియర్ ప్రసాద్, సిద్దారెడ్డి,వెంకట్రామి రెడ్డి,కొమెరా.నాగరాజు,రంగపురం నాయకులు సుబ్బారెడ్డి,కత్తి సుబ్బారెడ్డి,సంజీవ్,కళ్యాణ్, మరియు టైలర్ రౌఫ్,ఉమ్మర్ తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టసభల్లో మహిళలలకు 33శాతం రిజరేషన్లు కల్పించాలి

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన గ్రీవెన్స్ సెల్లో చట్టసభల్లో బీసీ మహిళలకు దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించుటకై వినిధి పత్రం ఇవ్వడం జరిగింది కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించి సమాజంలో స్త్రీలకు సరైన గుర్తింపు ఇచ్చి హక్కులు కల్పించడం హర్షనియం ఆనందదాయకం దేశంలో 30 కోట్ల పైగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన ఓ బి సి మహిళలను గుర్తించి ప్రస్తావించకపోవడం చాలా బాధాకరమైన విషయం కేవలం 10 శాతం లోపే ఓబీసీ మహిళలు ప్రభుత్వ ఫలాలను పొందుతున్నారు భారతదేశంలో 1931 లెక్కల ప్రకారం 20062 వెనుకబడిన కులాలవారు ఉన్నప్పటికీ వీరిలో 983 బీసీ కులాల వారు ప్రభుత్వాల నుండి ఎలాంటి ఫలాలు అనుభవించక పార్లమెంటు అసెంబ్లీ మెట్లు కూడా తాకలేని జీవితం గడుపుతున్నారంటే దేశంలో బీసీల పరిస్థితి ఎంత దమనీయంగా ఉందో తెలుస్తుంది దామాషా ప్రకారం బీసీ మహిళలకు రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం బీసీ మహిళలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టుటకు బీసీ మహిళ వేధింపులు నివారణ చట్టాన్ని తక్షణం కేంద్రం అమలు చేయాలని కోరుతున్నాం. బిసి జిల్లా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ పి జై శ్రీ జింక జయలక్ష్మి ధనలక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె సుధాకర్ జిల్లా గౌరవ సలహాదారులు సుంకేసుల ఖాదర్బాషా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు పాల్గొని జిల్లా డిఆర్ఓ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

## గుడిలో దొంగతనం చేసిన దొంగలు అరెస్టు.. కేసు నమోదు

**చిన్నమండెం,మేజర్‌న్యూస్:** కేసులో ముద్దాయిలు అయిన కొండూరు. చిన్న మరియు నలుగురు కలిసి చిన్న మండెం మండలం లో వెలసిన మల్లురమ్మ గుడి లో దొంగతనము చేయగా అదే రోజు మల్లురమ్మ గుడి ఈఓ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన చిన్నమండెం రమేష్ బాబు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్ట్ చేసి రాయచోటి కోర్ట్ నందు ఛార్జ్ షీట్ వెయ్యగా జడ్జి శారద మేడం విచారించి నిందితులకు 4 నెలల సాధారణ జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి 500 జరిమానా విధించటం జరిగింది సార్ గుడిలో దొంగతనం చేసిన దొంగలు

## దస్తగిరి స్వామి పండుగ

### - గ్రామంలో పెద్ద జండా ఊరేగింపు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :**మండల కేంద్రమైన దువ్వూరులో ఘనంగా దస్తగిరి స్వామి పట్టణం నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి దువ్వూరు గ్రామస్తులందరూ కుల మతాలకతీతంగా కలిసి దస్తగిరి స్వామి పండుగను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గంధంతో పూజించి గ్రామంలోని పురువీధుల్లో పెద్ద జెండాను ఊరేగింపు నిర్వహించారు. దస్తగిరి స్వామి దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు .పెద్దలు, యువకులంతా సంతోషంగా పండుగ నిర్వహించారు.

## అంగన్వాడి భవనం ప్రారంభం కావాలంటే ప్రభుత్వాలు మారాల్సిందేనా

**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆనంపల్లి గ్రామంలో అంగన్వాడి భవనము పూర్తయి దాదాపు ఏడు సంవత్సరాలు కావస్తుంది కానీ ఇప్పటివరకు అధికారులు భవన ప్రారంభోత్సవానికి పూనుకోకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది స్థానికంగా చిన్నపిల్లలు పక్కా భవనం లేక చిన్న రేకుల షెడ్డులో నడుపుతున్నారు సంబంధిత అధికారులు ఫ్లోరింగ్ సమస్యను చెబుతూ ఐదు సంవత్సరాలు కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని అన్నం పల్లి గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు అనంపల్లిలో పక్కా భవనం నిర్మితమైనదని ప్రజలు ఆనందించారు కానీ భవనం చిన్న చిన్న పనులు సాకు చూపించి ఏడు సంవత్సరాల పాటు వాయిదా వేయడంతో విసిగి కచ్చితంగా స్పందనలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు పోతామని తెలియజేశారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తక్షణమే ఈ భవన ప్రారంభానికి ప్రయత్నం చేస్తారని చేయాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు సంబంధిత అధికారిని ఎవరైనా అడగగా ఫ్లోరింగ్ ఎలక్ట్రిక్ పనులకు నిధులు లేవని అక్కడ పనిచేసే అంతవరకు ప్రారంభించలేమని తెలియజేశారు

## గడియారం వెంకట శేషశాస్త్రి సాహిత్య పురస్కార ప్రధానం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:**స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో ఆదివారం రాత్రి రచన సాహిత్య వేదిక, గడియారం వారి కుటుంబం సంయుక్త ఆధ్వర్యంలో గడియారం వేంకటశేషశాస్త్రి 42వ సాహిత్య పురస్కార ప్రదాన సభను రచన సాహిత్య వేదిక అధ్యక్షుడు విహారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అవధాని నరాల రామారెడ్డికి గడియారం వేంకటశేషశాస్త్రి 42వ సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న యోగివేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి ఎన్ని రచనలు చేశామనేది ముఖ్యం కాదని, ప్రతిభకు పట్టం కట్టి సాహితీ లోకంలో చిరస్థాయిగా నిలవడం ముఖ్యమని అన్నారు. నరాల రామారెడ్డి వెయ్యికిపైగా అవధానాలు చేశారని, అమెరికాలో అవధాన కౌస్తుభ బిరుదుతోపాటు ఎంతో మంది ఆయనను పలు అవార్డులు బిరుదులతో సత్కరిం చారన్నారు. ఆయనకు గడియారం పురస్కారం ఇవ్వడం హర్షణీయమన్నారు. కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డీకే చదువులబాబు మాట్లాడుతూ అవధాన రంగంలో విశిష్ట సేవలు అందించిన నరాల రామారెడ్డికి గడియారం సాహితీ పురస్కారం అందించడం అభినందనీయమని తెలిపారు. శతావధాని ఆముదాల మురళి మాట్లాడుతూ రామారెడ్డి అవధానం వేరు, తమ శతావధానం వేరు అన్నారు. తొడగొట్టిన పండితుల మధ్య అవధానాన్ని అవలీలగా చేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఆంధ్రప్రదేశ్లో అనేక పట్టణాలు, నగరాల్లో అనేక అష్టావధానాలు నిర్వహించి, అమెరికాలో ఆటా, నాటా, తానా సంస్థల ద్వారా సన్మా నాలు అందుకోవడం ఒక ఎత్తయితే, గడియారం వేంకటశాస్త్రి సాహితీ పురస్కారం అందుకోవడం ప్రత్యేకత సంతరించుకుందన్నారు. డాక్టర్ మూలె రామమునిరెడ్డి తన గురువైన రామారెడ్డి అవధానం లో దత్తపదులు, సమస్యలు, అప్రస్తుత అంశాలు ఎలా పూరించారనేది పద్య రూపంలో వివరించారు. రచన సాహిత్య వేదిక ఉపాధ్యక్షుడు గడియారం వెంకటశేషశర్మ, కార్యదర్శి డాక్టర్ భూతపూరి గోపాలకృ ష్ణ శాస్త్రి, కార్యవర్గ సభ్యులు అన్నవరం రామ్కు మార్, నంద్యాల సురేష్ కుమార్, ముడియం కిశోర్ కుమార్, గడియారం కుటుంబీకులు, సాహితీ వేత్తలు, సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ ఓట్ల తొలగింపునకు చర్యలు చేపట్టండి

**- ఆర్డీవోకు టిడిపి నాయకుల వినతి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో వందలకొద్ది బయటపడుతున్న అక్రమ ఓట్ల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్డిఓ ఎం.ఎస్. మురళికి వినతి పత్రం అందజేశారు.మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు షాజహాన్ బాషా ఆదేశాల మేరకు సోమవారం నాయకులు నాగూర్ వలి,వేమయ్య, ప్రసాద్,పూలకుంట్ల హరిబాబు,బాలు,నాగమణి ఈశ్వరిలు ఆర్డీవోను కలిసి ఓటర్ల జాబితాలోని లోటుపాట్లపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాగూరు వలి మాట్లాడుతూ ఓటరు జాబితాలో ప్రజలు మార్పులు,చేర్పులు చేసుకునే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ 4,5 తేదీల్లో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసిందన్నారు.ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి తాము పలు ప్రాంతాల్లోని ఓటర్ల జాబితాలను పరిశీలించామన్నారు.ఈ నేపథ్యంలో ఎన్వీఆర్ లేఔట్ లోని ఓ వ్యక్తి ఇంట్లో 40 ఓట్లు ఉండగా గుర్తించడం జరిగిందన్నారు.అయితే వాటిని బీఎల్ఓలు సరిచేసిన పిమ్మట ఇంకా 28 ఓట్లు ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. అదేవిధంగా పట్టణంలో ఇదే తరహాలో అనేక అక్రమ ఓట్లు ఉన్నాయన్నారు.అక్రమ ఓట్లు ప్రజాస్వామ్యానికి మంచిది కాదనీ,వీటిని సత్వరమే తొలగించి పకడ్బందీ ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు.దీనిపై ఆర్డీవో స్పందిస్తూ ఓటర్ జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ ఓట్లను తొలగిస్తామని హామీ ఇచ్చారన్నారు.

## వైకాపా మోసాలను ఇంటింటికీ చెబుదాం

**- టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి**

**వేంపల్లె మేజర్ న్యూస్:**టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, వైకాపా నాయకులు చేస్తున్న మోసాలను ఇంటింటికీ వెళ్లి చెబుదామని తెలుగుదేశంపార్టీ వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గిడ్డంగివారిపల్లి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డితో కలిసి ఆయన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రతి ఇంటింటికీ వెళ్లి టిడిపి మేనిఫెస్టో, చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు అధికార దాహంతో టిడిపి శ్రేణులను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం పాలన, ప్రజా సమస్యల పరిష్కారం మానేసి రాజకీయ కక్షలతో ప్రతిపక్షాలను, నిలదీసే వర్గాల అణచివేతకు కుయుక్తులు పన్నుతోందని, నియంత పాలనను స్వస్తి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధిస్తోందని, వైకాపాప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు ఆశక్తి చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, శివసాగర్ రెడ్డి, గణేష్ నాయక్, గువ్వల మురళి, మహమ్మద్, శ్రీను, దక్కారమేష్, నామా వేమ, ఇలియాస్, నాగభూషణం, ఈశ్వరయ్య తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించనున్న ప్రభుత్వం





**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** వ్యవసాయంలో పనులని సులభంగా చేసే నూతన పరికరమే ఈ డ్రోన్. డ్రోన్ వినేందుకు కొత్త పదంలా అవలంబిస్తున్నా వ్యవసాయంలో వీటి ప్రాముఖ్యత అమోఘం అని ఏడీఏ శ్రీలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ డ్రోన్ అనేది ఒక వైమానిక వాహనం. ఇది పంట ఉత్పత్తిని పెంచడానికి మరియు పర్యపరీక్షించడానికి ఉపయోగపడుతుంది. దీనిని అధునాతన సెన్సర్స్ మరియు డిజిటల్ ఇమేజ్ ద్వారా రైతులు తమ పొలం యొక్క చిత్రాన్ని స్పష్టంగా చూడవచ్చు. పంటల పరిస్థితిని, చీడపీడల గురించి తెలుసుకోవచ్చు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగానికి సంబంధించి వ్యవసాయ శాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది అని అన్నారు. డ్రోన్ లతో పిచికారి చేయడం వలన నీరు,మందు సమయం చాలా వరకూ ఆదా అవుతుంది. పిచికారి కోసం ఎక్కువ నీరు పురుగు మందు వాడాల్సిన అవసరం లేదు. పురుగుమందులు మరియు కలుపు మందులు పిచికారి చేసేటప్పుడు వచ్చే విషవాయువు ప్రభావం నుండి మరియు గుండెపోటు నుండి ఈ వ్యవసాయ డ్రోన్లు రైతులకు రక్షణనిస్తాయి. అదేవిధంగా డ్రోన్ లు వలన మరో సౌలభ్యం కూడా మొబైల్ యాప్ జిపిఎస్ ల్యాండ్ మాప్పింగ్ ద్వారా నిర్దిష్ట పరిమాణంలో పొలంలోని మొక్కలు అన్నింటిని సమానంగా మందుని ఎగురుతూ చెల్లుతుంది. డ్రోన్ కి అనుసంధానం చేసే కంప్యూటర్ లేదా స్మార్ట్ ఫోన్ ద్వారా పొలంలో కావలసిన చోట డ్రోన్ కెమెరా ని తిప్పుతూ ఫోటోలు కూడా తీయవచ్చు. డ్రోన్స్ ఉపయోగములు ఈ వ్యవసాయ డ్రోన్ లో రోజుకి 20 నుండి 25 ఎకరాలు పిచికారీ చేయగలదు. పంటల్లో పురుగులు తెగుళ్ల తాకిడి ఎక్కువ అయినప్పుడు వెంటనే పురుగు మందులు పిచికారీ చేయడానికి కూలీల కొరత ఎక్కువ, అటువంటి సమయంలో మనకు డ్రోన్స్ ఎంతగానో సహాయపడుతుంది 10 మంది చేసే పనిని డ్రోన్ ఒకటే చేస్తోంది.వ్యవసాయ డ్రోన్ తో పిచికారి తక్కువ ఖర్చుతో కూడుకున్నది మరియు 90 శాతం నీటిని మరియు 95 శాతం సమయాన్ని ఆదా చేయవచ్చు. డ్రోన్స్ పైలెట్ కంట్రోలర్ మొబైల్ యాప్ స్మార్ట్ ఫోన్ లేదా కంప్యూటర్ ఆదేశాల ద్వారా పనిచేస్తుంది. మనకు కావలసిన నిర్దిష్ట ప్రాంతంలో వైమానిక ఇమేజింగ్ మ్యాపింగ్ ద్వారా నడిపించవచ్చు. సబ్సిడితో డ్రోన్ల అందజేత.10 లక్షలు విలువ జేసె డ్రోన్న్ యంత్రం పై రూ.4 లక్షలు వరకు సబ్సిడీ వుంటుంది. బి.యస్సీ(అగ్రికల్చర్)/ డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ చదివిన వారికి 50 శాతం వరకు రాయితీ కల్పించారు.ఇందు కొరకు ఐదు మంది రైతులు కలిసి గ్రూపుగా ఏర్పడి బ్యాంకు ఖాతా తెరవాలి 10 శాతం రైతు వాటా చెల్లించి తక్కిన మొత్తానికి బ్యాంకూ ద్వారా లోను తీసుకోవాలి.అన్నారు. ఈ కార్యక్రమములో 4 మండలాల దివాకర్,గీత,కిశోర్,బాష సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష"ను ప్రత్యేక ప్రాధాన్యతతో నిర్వహించాలి

**- కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**కడప బ్యూరో, మేజర్న్యూస్:**5వ స్టేజీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రధాన్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం తాడేపల్లి నుండి "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన వీసీ కి.. కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లు హాజరయ్యారు. సీఎం విసి ముగిసిన అనంతరం.. ఆయన అందించిన మార్గదర్శకాల మేరకు... సంబందిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. జిల్లాలో అత్యంత ప్రధాన్యతతో క్షేత్ర స్థాయిలో అమలవుతుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుతం 5వ దశలో జరుగుతున్న "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం జిల్లాలో చివరి దశలో ఉందని.. ఇప్పటికే హెల్త్ క్యాంపులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన వారికి.. రెఫరల్ ఆసుపత్రుల్లో అందించే చర్యలను వేగవంతం చేయాలన్నారు.వచ్చే ఏడాది జనవరి నుండి "జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపులు తిరిగి నిర్వహించడం జరుగుతోందన్నారు. మండలంలో నెలకు ఖచ్చితంగా నాలుగు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, ఈ కార్యక్రమం అన్ని సచివాలయాలను కవర్ చేస్తూ.. నిరంతర ప్రక్రియగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండవ విడతగా.. వైద్య సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి.. ఇంకా ఇవారైనా హెల్త్ క్యాంపులు మిస్సయ్యారేమో తెలుసుకుని తిరిగి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైతే అపరేషన్లకు రెఫర్ చేయాలన్నారు. ప్రతి కుటుంబాన్ని ఆరోగ్య సురక్ష ద్వారా జల్లెడ పట్టి.. అర్హులైన వారందరికీ వైద్య పరీక్షలు చేయాలన్నారు.

## కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్ళి పరిష్కరిస్తా

**-వైసిపి నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి**

**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండలంలోని వంగిమల్లలో ఎనిమిది వేల కోట్ల పెట్టుబడితో నిర్మించబోతున్న గ్రీన్ కో సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది రానీయబోమని ఈ ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న అన్ని రకాలైన రైతులకు సమన్యాయం చేస్తామని రాజంపేట నియోజ కవర్గ వైసిపి నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి ( మదన్ రెడ్డి) ఈరోజు తనను కలిసిన రైతులకు భరోసా ఇచ్చారుభూ అనుభవదారులతో కలిపి డీకేటి పట్టాదారులకు ఆర్ఎస్ఆర్ పట్టాదారులకు సమానంగా భూ నష్టపరిహారం వచ్చేటట్లు అన్నమయ్య జిల్లా కలెక్టర్ తో మాట్లాడతామని రైతులెవరు ఆందోళన చెందవద్దని సూచించారు.

## బోనాలలో సచివాలయం ప్రారంభించిన ఎంపి

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని బోనాల గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన 79 లక్షలతో వ్యాయామంతో నిర్మించిన గ్రామ సచివాలయం, మరియు రైతు భరోసా కేంద్రం,మరియు వైయస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్,ని ప్రారంభించిన కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, పాడా ఓయస్డి అనిల్ కుమార్ రెడ్డి, సోమవారం ఉదయం 6 :15 నిమిషాలకు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరియు మహాత్మా గాంధీ, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు నివాళులు అర్పించారు.అనంతరం వైయస్సార్ విలేజ్ క్లినిక్ లో కేక్ కట్ కట్ చేశారు. అలాగే గ్రామ ప్రజలు వైయస్ అవినాష్ రెడ్డి కి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల అధికారులు, మండల నాయకులు,పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎన్ఆర్ఐ ప్రశంశలు





ప్రముఖులతో సంక్షేమ పథకాలకు సహకరిస్తాను అంటున్న సలీం

**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాల పై సింహాద్రిపురం కు చెందిన ఎన్ ఆర్ ఐ మహమ్మద్ సలీం ప్రశంసలు కురిపిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తన వంతు సహకరిస్తానంటూ ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వివరాలకు వెళితే సింహాద్రి పురానికి చెందిన ఎన్ఆర్ఐ మహమ్మద్ సలీం వైకాపా రాష్ట్ర ప్రభుత్వం పార్టీల ప్రమేయం లేకుండా అర్హతఏ ప్రామాణికంగా సంక్షేమ పథకాలను గడప వద్దకే అందిస్తున్నటువంటి వైకాపా ప్రభుత్వ పనితీరు పట్ల ఆయన ప్రశంసలు కురిపిస్తూ మునుపెన్నడు ఏ ప్రభుత్వంలో లేని విధంగా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారి అభ్యున్నతికి సహాయపడే విధంగా ప్రభుత్వ పథకాలను రూపొందించి ఎన్ని అడ్డంకులు ఎదుర్కొంటున్నప్పటికీ వాటి అమలుకు ప్రభుత్వం చేపడు తున్నటువంటి చర్యలు అమోఘం అని, ఈ విషయాలలో ప్రభుత్వ పనితీరును అభినందిం





చవలసినటువంటి అవసరం ఎంతైనా ఉన్నదని అవసరం అయితే తన శక్తి మేరకు పార్టీ అభ్యున్నతికి సహకరిస్తానని తెలియజేస్తూనే ప్రభుత్వమును అభినం దించే చర్యలో భాగంగా కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి అనంతపురం



ఎంపీ తలారి రంగయ్య రాప్తాడు శాసనసభ్యుడు తో పూర్తి ప్రకాష్ రెడ్డి సింగనమల ఇన్చార్జ్ శివారెడ్డి ఉరవకొండ ఇన్చార్జి విశ్వేశ్వర్ రెడ్డి తదితరులను మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ చర్యలకు ప్రశంసలు అందించారు



# వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

సాగైన మినుము పంట పరిశీలన – రాష్ట్ర ఉద్యాన సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి..



**కమలాపురం మేజర్న్యూస్ :** సాగుచేసిన పంటలకు వర్షాభావం వల్ల ఎండు దశకు చేరుకుంటున్నాయని ఈ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర ఉద్యానవన సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి అన్నారు, సోమవారం కమలాపురం మండల పరిధిలోని గొల్లపల్లి, టీ .చదిపి రాళ్ల గ్రామాల్లో సాగుచేసిన మినుము పంటను పరిశీలించారు ఖరీఫ్ సీజన్లో సెప్టెంబర్ నెలలో కురిసిన మంచి వర్షాలకు అత్యధిక శాతం మినుము పంట రైతులు ఎక్కువగా సాగు చేశారన్నారు ప్రస్తుతం వర్షాలు లేక ఈ పంట సాగు ఎండు దశకు చేరుకుంటుందన్నారు ఈ పరిస్థితులన్నీ ప్రభుత్వానికి తెలియజేస్తా మన్నారు ఈపంట సాగుకు ఇప్పటికే ఎక్కువగా పెట్టుబడులు పెట్టామని వర్షాలు లేక ఎండిపోతున్న మినుము పంట వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు వివరించారు ప్రభుత్వపరంగా ఆదు కోవాలని కోరారు రాష్ట్ర ఉద్యాన సలహాదారు వెంట కమలాపురం సహాయ వ్యవసాయ సంచా లకులు ఏ.వి నరసింహారెడ్డి పాల్గొన్నారు మం డలంలో 40 20వేల ఎకరాల్లో మినుము పంట సాగు చేయడం జరిగిందన్నారు అందులో 1600 వందల ఎకరాలు నీటి పారుదల కింద 2220 ఎకరాలు వర్షాధారం కింద సాగు చేయడం జరిగిందన్నారు మినుము పైరు బెట్ట నుండి తట్టుకునేందుకు 19-19-19 ఐదు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు అలాగే 13, 0 ,45ను5 గ్రాములు లీటర్ నీటిలో పురుగుమందుతోపాటు కలిపిపిచికారిచేసుకోవాలని రైతులకు సూచించారు దీనివల్ల మొక్కకు త్వరగా పోషకాలు అందుతాయి అన్నారు కొద్ది మేర బెట్ట నుంచి పంటను కాపాడుకోవచ్చుఅన్నారుఈకార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి డిసిసిబి వైస్ చైర్మన్ మాచుపల్లి సుబ్బారెడ్డి ఎంపీపీ భాస్కర్ జెడ్పిటిసి సభ్యురాలు సుమిత్ర, రాజశేఖర్ రెడ్డి చిన్న చెప్పలి ఎంపిటిసి సభ్యుడు జగన్ మోహన్ రెడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రామసుబ్బారెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి వ్యవసాయ సహాయకుడు మహేశ్వర్ రెడ్డి చదిపి రాళ్ల గ్రామ సర్పంచ్ చిన్ని మైసూరారెడ్డి సురేష్ రైతులు పాల్గొన్నారు..

# టపాసుల దుకాణదారులు నిభందనలు పాటించాలి

– తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి



**వేంపల్లె మేజర్న్యూస్:** టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు తప్పనిసరిగాప్రభుత్వనిబంధనలుపాటించాలనివేంపల్లె తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీఐ చాంద్ బాషా, ఎస్సై తిరుపాల్ నాయక్, విద్యుత్ శాఖ జేఈ చంద్రశేఖర్ మరియు ఫైర్ సిబ్బంది లతో కలిసి టపాసుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. షాపుల మధ్య నిర్దేశించిన దూరం, నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అధికధరలకుటపాసులువిక్రయిస్తేచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. అలాగేప్రజలుకూడాదీపావళిపండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు

# మోటార్ల దొంగ అరెస్ట్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మంజునాథ్ రెడ్డి

**నందలూరు మేజర్న్యూస్ :** నందలూరు పరిధిలోని నిర్మాణంలో ఉన్న గృహాలు, ఇళ్ల వద్ద ఉన్న వాటర్ మోటర్లను దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి అతని నుండి ఆరు మోటర్లు స్వాధీనపరుచుకున్నట్లు రాజంపేట రూరల్ సిఐ మంజునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ అబ్దుల్ జహీర్ తన సిబ్బందితో కలిసి నందలూరు మండల పరిసర ప్రాంతాలలో మూవింగ్ చేస్తుండగా సోమవారం ఉదయం 10 గంటలకు ఆల్విన్ ఫ్యాక్టరీ సమీపంలోని బస్టాండ్ వద్దఅనుమానాస్పదంగాఉన్న షేక్ మస్తాన్ అరెస్టు చేసి అతని వద్ద నుండి ఆరు మోటర్లు స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ మోటారు దొంగతనాలకు పాల్పడిన షేక్ మస్తాన్ అనే వ్యక్తి గతంలో రాయచోటి టౌన్ పరిధిలోని కొత్తపల్లిలో నివాసముండేవాడనిప్రస్తు తం రాజంపేట మండల పరిధిలోనిబోయనపల్లెగ్రామంలోనివాస ముంటు నాడనిఅతనివద్ద నుండి 75,000 వేల రూపాయల విలువ గల ఆరుమోటార్లనుస్వాధీ నపరచుకోవడం జరిగింద న్నారు. ఈ కార్యక్ర మంలో ఏ ఎస్ ఐ లు శంకర్ నాయక్, రాయుడు, పోలీసు సిబ్బంది మహేంద్ర, వర్మ, దర్బార్, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఉర్లగడ్డ పోడులో సిసి రోడ్డుకు భూమి పూజను నిర్వహించిన ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం లో సోమవారం ఉర్లగడ్డపోడు హరిజనవాడ నందు గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ నిర్వహించిన సమయంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు దృష్టికి గ్రామస్తులు రోడ్డు సమస్య చాలా ఇబ్బందిగా ఉందని విన్నవించగా , ఊరు సమస్యను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అయిదు లక్షల రూపాయల వ్యయంతో, సోమవారం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు రోడ్డు నిర్మాణానికి భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గత 70 సంవత్సరాలుగా ఉన్నరోడ్డుసమస్యనుపరిష్కరించినందుకు, పూలతో ఘన స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యేకి తన అభిమానాన్ని భారీ ఎత్తున చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, రైల్వే బోర్డు మెంబర్ భరత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, ఆర్వి రమణ,గోపి,చంద్రశేఖర్, ఓబుల్ రెడ్డి,దమ్ము రఘు రమణ సుబ్బయ్య,మోహన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జాబ్ మేళాతో మహిళల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పాటు

– మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి



**సిద్దవటం మేజర్న్యూస్ :** జాబ్ మేళాతో మహిళల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పాటునందిస్తుందని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం మండల సమైక్య కార్యాలయంలో సోమవారం డిక్సన్ కంపెనీ మరియు గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్వర్యములో నిరుద్యోగ యువతకు (మహిళలకు) డిక్సన్ కంపెనీ కొప్పర్తి వారిచే ఉద్యోగాల కల్పనపై కంపెనీ ప్రతినిధులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారతకు ఇదొక సువర్ణ అవకాశం అని మహిళలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఏరియా కో-ఆర్డినేటర్ వేణుమాధవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఉద్యోగాలు పొందడం వల్ల మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడు తుందన్నారు. ఎంపిడిఓ జవహర్ బాబు మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధులే మీ దగ్గరకు వచ్చి ఉద్యోగ అవకాశం కల్పిస్తూన్నారని కాబట్టి ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిపి ట్రైన్ పృధ్వి, డిక్సన్ కంపెనీ ప్రతినిధి అశోక్, ఏపిఎంవెంకటేశ్వర్లు, శ్రీనిధి ఏపిఎం నర్సింహులు, సీసీలు మహిళా అభ్యర్థులు పాల్గొన్నారు.

# అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

– మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** అర్జీదారుల సమస్యలు సకాలంలో పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ పేర్కొన్నారు. సోమవారము స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ మాట్లాడుతూస్పందనకార్యక్రమంలోప్రజలనుంచిఅర్జీలు స్వీకరించి ,పరిశీలించి ఫిర్యాదుదారుల విజ్ఞప్తిని క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించి ,పారదర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్నిత గడువులోపు ఆర్జీల పరిష్కారం జరగాలన్నారు. సచివాలయాలకు వివిధ అవసరాలపై వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన తెలిపారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిశీలించి సచివాలయ పరిధిలో పరిష్కారం కానివి మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, అంగన్వాడి సూపర్వైజర్లు వరలక్ష్మి ,సౌజన్య, విఆర్ ఓలు, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ లు,పాల్గొన్నారు.

# కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం చేస్తాం

గాలివీటి విజయసాగర్ రెడ్డి(మదన్ రెడ్డి)



**అన్నమయ్య ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలో వంగిమల్లలో ఎనిమిది వేల కోట్ల పెట్టుబడితో నిర్మించబోతున్న గ్రీన్ కో సోలార్‌పవర్‌ప్లాంట్ ప్రాజెక్ట్ వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది రానీయ బోమని, సదరుప్రాజెక్టువల్లభూములుకోల్పోతున్నఅన్ని రకాలైన రైతులకు సమన్యాయం చేస్తామని రాజంపేట నియోజకవర్గ వైసిపి నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి (మదన్‌రెడ్డి)ఈరోజుతననుకలిసినరైతులకుభరోసాఇచ్చారుభూ అనుభవదారులతో కలిపి డీకేటి పట్టాదారులకు ఆర్ఎస్ఆర్ పట్టాదారులకు సమానంగా భూ నష్టపరిహారం వచ్చేటట్లు అన్నమయ్య జిల్లా కలెక్టర్ తో మాట్లాడతామని రైతులెవరు ఆందోళన చెందవద్దని మదన్ రెడ్డి గ్రామస్థులకు సూచించారు.

# ప్రజా సమస్యల స్పందన కార్యక్రమంలో కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా చేపట్టినటువంటి స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం తహసిల్దార్ కార్యాలయం లో నిర్వహించినటువంటి స్పందన కార్యక్రమంలో పలు సమస్యలు గురించి అక్కడికక్కడే ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పరిష్కారం కోసం చర్చించారు.ఈ సందర్భంగా తసిల్దార్ రామ్మోహన్ రావు,డీ టి అమరేశ్వరి, ఎంపీడీవో జాషువా, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ,విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



# కొండయ్య స్వామి ఆశ్రమంలో రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

వేలాది మంది భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం- రెండవ రోజు కొనసాగుతున్న కోలాటం చెక్కభజన సాంస్కృతిక కార్యక్రమాలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ధరణి తిమ్మాయపల్లెలో జరిగినటువంటి బండలాగుడు కార్యక్రమానికి ఆహ్వానించిన శ్రీ అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకల్లో నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలనుమైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ప్రారంభించారు.వేలాది మంది భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్ర మంరెండవ రోజు కొనసాగుతున్న కోలాటం చెక్కభజన సాంస్కృతిక కార్యక్రమాలు కొండయ్య స్వామి ఆశ్రమంలో రాష్ట్రస్థాయి బండలాగు పోటీలుశ్రీ శ్రీ దిగంబర అవధూత కొండయ్యస్వామి 42వ జన్మదిన వేడుకల శుభసంధర్బంగా కొండయ్య స్వామి ఆశీస్సులతో రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ధరణితిమ్మాయపల్లె గ్రామం మైదుకూరు మండలం వైయస్సార్ కడప జిల్లా జాక్ పాట్ విభాగం విజేతలు లిస్టు 1.వ స్థానం సాధించిన వారు ఎస్ ఎస్ బుల్స్,సజ్జా హాస్య చౌదరి కూకట్పల్లి గ్రామం హైదరబాద్ (ఛత్రపతి అండ్ భీముడు)2854.04అడుగులు3,00,000 లక్షలు రూపాయలు గోమాతను గెలుచుకోవడం జరిగింది





2.వ స్థానం సాధించిన వారు పి ఆర్ మెమోరియల్‌బుల్స్ పులగం తిషజ్ఞ జస్విత రెడ్డి కుంచనపల్లే గ్రామం గుంటూరు జిల్లా(హిట్లర్ పఠాన్)1891 అడుగులు లాగి2,00,000 లక్షలు రూపాయలు గెలుచుకున్నారు.వ్యాఖ్యతలు గంగారు చంద్ర మోహన్ రెడ్డి సదాశివరెడ్డి నారాయణ స్వామిజాక్ పాట్ విభాగానికి మొదటి బాహుమతి సాదించిన వారికిఒక గోమాత ను ఇవ్వడం జరిగింది. దాతలు దేవన రమేష్ రెడ్డి , ఆలాగే చిలుమురి కుమార్ రెడ్డి , ఇద్దరు కలిపి గోమాత ను ఇవ్వడం జరిగింది.

# పాలస్తీనాపై దాడులను వెంటనే ఆపాలి

జమీయత్ ఉలేమా హిందూ ఆధ్వర్యంలో ర్యాలీ




**కలికిరి మేజర్ న్యూస్ :** పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేసుకున్న దాడులను వెంటనే ఆపాలని జమయిత్ ఉలేమహింద్ ఉమ్మడి చిత్తూరు జిల్లా సెక్రెటరీ ఎండిఎం ముస్తఫా అన్నారు. పాలస్తీనా పై దాడులకు నిరసనగా సోమవారం కలికిరిలో శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూమొదటిప్రపంచ యుద్ధానంతరం. బాత్ ఫోర్ డిస్టర్నెషన్ ద్వారా పాలస్తీనాలో ప్రవేశించిన యూదులుహిట్లర్ సాగించిన యూదుల మరణ కాండకు భయపడి ప్రపంచ దేశాల నుండి పాలస్తీనాకు శరణార్థులుగా వచ్చిన యూదులు ఆదేశాన్నే ఆక్రమించి, ఆ దేశానికి కేవలం గాజా,వెస్ట్‌బ్యాంక్‌లలో 12% భు భాగాన్ని మాత్రమే మిగిల్చారని, ప్రస్తుతం ఇజ్రాయిల్ యుద్ధనీతికి వ్యతిరేకంగా సామాన్య ప్రజల నివాసాలపై, హాస్పిటల్ పై , 110 మసీదులపై, 260 స్కూళ్లపై, ఇంకా శరణార్థి శిబిరాలపై పైశాచికంగా బాంబుల వర్షం కురుపిస్తూ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని, ఇప్పటి వరకు వీరి దాడి ఫలితంగా 11000 మంది సామాన్య ప్రజలు చనిపోయారని, 35000 మంది వరకు గాయ పడ్డారని, అందులో 4000 మంది అమాయక పసివాళ్ళు ఉండడం అక్కడ దయినందిన పరిస్థితికి అద్దం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి చలించి మానవత్వం పునరుత్తేజ పరచటానికికలికిరిలోవివిధ సంఘాల ఆధ్వర్యంలో శాంతిర్యాలివిజయవంతంగానిర్వహించ డమైనదని తెలిపారు.దీనికి కలికిరి ముస్లిం సోదరుల, కలికిరి జమియత్ సదర్ హాఫిజ్ సయ్యద్ పర్ వాజత్, సి . మహబూబ్ బాషా, ఫ్రిజన్, కరీముల్లా, వివిధ సంఘాలనాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని నేలటూరు గ్రామంలోని బొంతపల్లి భాస్కర్ రెడ్డి అనే రైతు యొక్క వరి పొలాన్ని డాక్టర్ ఎం జాన్సన్ ప్రధాన శాస్త్రవేత్త , శ్రీవల్లి శాస్త్రవేత్త వ్యవసాయ పరిశోధన స్థానం ఊటకూరుకేంద్రం నుంచి సోమవారము పరిశీలించారు . నేలటూరు గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి రైతు తన పొలము సరైన ఎదుగుదల లేదని పురుగుమందు పిచికారి చేయడం వల్ల ఎదుగుదల ఆగిపోయిందని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డికి నాలుగురోజులక్రితం ఫిర్యాదు చేసుకున్నారు. దాని ఆధారంగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి వరి పొలాన్ని సందర్శించిశాస్త్రవేత్తలుసందర్శన కొరకు అధికారులకు నివేదించి ఉన్నారు, తద్వారా శాస్త్రవేత్తలు సోమవారం వరి పొలాన్ని పరిశీలించి, పొటాష్ లోపం ఉందని, మరియు పైరు పొట్ట దశలో ఉండి రెండు రకాల మందులు కలిపి పిచికారి చేయడం వల్ల, మరియు గాలిలో తెమశాతం తక్కువ ఉండి, పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉండటం వల్ల పైరు తీవ్ర ఒత్తిడికి గురై బలహీనంగా ఉండడం వల్ల సరైన సమయంలో పొట్ట దశలో ఉన్న వరి పంట, వెన్ను సరైన సమయంలో బయటికి రాలేదు అని తెలియజేశారు. ఈ సందర్భంగా రైతుకు 13- 0 -45 అనే మందును 10 గ్రాముల లీటర్ నీటిని వెంటనే పిచికారి చేయమని తెలిపారు. మొక్కల నమూనాలను పరిశీలించుటకు తాము తీసుకెళుతున్నామని, రెండు రోజుల్లో నివేదిక అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రామ్ చరణ్, మరియు నేలటూరు రైతులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత హెచ్‌పి గ్యాస్ కనెక్షన్లు

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి – శ్రీ సాయి హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం పరిధిలోని మహిళలకు శ్రీ సాయి హెచ్ పి గ్యాస్ ఏజెన్సీలో అందిస్తున్నటువంటి ఉచిత గ్యాస్ కనెక్షన్ల అవకాశాలను సద్వినియోగ పరచుకోవాలనిశ్రీసాయిహెచ్‌పిగ్యాస్ యాజ మాన్యం యాజమాన్యం తెలియజేశారు. వీటిలో భాగంగా పులివెందులలో ఉన్నటువంటి నారాయణ స్కూల్ వద్ద గల శ్రీ సాయి హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యంఅందిస్తున్నటువంటి వివరాల మేరకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఇండియా మొత్తం పైన 75 లక్షల హెచ్పీ గ్యాస్ కనెక్షన్లు, ఉచితంగా అందించడం జరుగుతుందని వీటిలో భాగంగా ఉచిత కనెక్షన్ సిలిండర్ రెగ్యులేటర్ స్టవ్వు రెగ్యులేటర్ పైపు స్టవ్ పంపిణీ చేయడం జరుగుతుంది. 18 సంవత్సరాలు పూర్తి అయినటువంటిమహిళలకుమాత్రమే ఈ పథకానికి అర్హులని,అర్హతకలిగినవారుఈపథకానికి కావలసినటువంటి రేషన్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డులో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులు, మహిళ బ్యాంకు పాస్బుక్ జిరాక్స్, మహిళనాలుగు పాస్ ఫోటోలు,ఎస్సీఎస్టీ అయినచో వారి క్యాస్ట్ సర్టిఫికెట్ లు తీసుకుని శ్రీ సాయి హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ వద్దకు




వెళితేవెంటనేగ్యాస్‌కనెక్షన్లు ఇవ్వడం జరుగుతోందని మరిన్ని వివ రాలకు కోసం9000980887 సంప్రదిం చవలెనని శ్రీ సాయి హెచ్.పీ గ్యాస్ యాజమాన్యం రాజ్యలక్ష్మి తెలియజేశారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలి

– మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్..



**వల్లూరు మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకం కింద 2022- 23 సంవత్సరానికి గాను వల్లూరు మండలంలో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందానికి సంబంధిత అధికారులు సహకరించాలని ఎంపీడీవో కె. ఆర్.ఎం.ప్రసాద్ తెలిపారు, సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 17 విడత సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో చేసిన పనులను పూర్తిగా సామాజిక తనిఖీ బృందానికి చూపించి అందుకు సంబంధించిన రికార్డులను అందించాలన్నారు ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామసభలు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు డ్వామా డివిఓ యోగాంజనేయరెడ్డి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులతో పాటు పెన్షన్ పంచాయతీరాజ్ పనులను కూడా పరిశీలించాలని తెలిపారు ఎస్ ఆర్ పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డిఆర్ పిలకు కేటాయించిన గ్రామాల్లో ఉండి ఉపాధి హామీ పనులను తనిఖీ చేయించాలని గ్రామసభలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ సుధారాణి, పి ఆర్ ఏ ఈ పవన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ముజీబ్, ఏపిఓ పార్థసారథి, డి ఆర్ పి లు అన్ని సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు..

# సచివాలయ అడ్మిన్ సెక్రెటరీ ,నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం

మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందులమునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని 18 వార్డు సచివాలయం అడ్మిన్ సెక్రెటరీలతో సచివాలయం నోడల్ అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూముఖ్యంగావార్డుసచివాలయం వాలింటీర్లు ద్వారా ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ వాళ్ల ఫోన్ లో ఆరోగ్య శ్రీ యాప్ డౌన్లోడ్ చేయించడము మరియు ఆయుష్మాన్ భారత్ పతకము పిఎంజెఏవై నందు ఈ.కే.వై.సి.చేయించాలన్నారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూడాలని ఆయన అన్నారు.ఆరోగ్య శ్రీ లో అర్హత ఉన్న వారందరు వార్డు వాలింటీర్లద్వారామీమొబైల్ యాప్ లో డౌన్లోడ్ చేయించు కోవాలి ,పిఎంజెఏవై పథకము కొరకుఈకెవైసి చేయించు కోవాలని కోరడమైనది తెలియజేశారు సచివాలయంసిబ్బందిమున్సిపల్అధికారులుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్సు యాత్ర విజయవంతం చేయండి



సామాజిక బస్సుయాత్రపై సూచనలిస్తున్న మండల అధ్యక్షుడు చౌడేశ్వర

**తంబళ్లపల్లె,మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువులో ఈ నెల 10న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సారథ్యంలో జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రకు మండలంలోని వైకాపాశ్రేణులు జనత రంగమై తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షుడు చౌడేశ్వర పిలుపు నిచ్చారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వైకాపా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 56 నెలల వైకాపా ప్రజారంజక పాలనపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మరో మారు వారి ఆశీర్వాదం కోసం చేస్తున్న ఈ బస్సు యాత్ర ప్రతి వైకాపా కార్యకర్త విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, పెద్దిరెడ్డి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ఆదర్శప్రాయం

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ఎల్వి ప్రసాద్ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం హర్షనీయమని ఎంపీడీవో సురేంద్రనాథ్ కొనియాడారు. సోమవారం ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ కోటయ్య సారథ్యంలో టెక్నీషియన్లు మహేంద్ర, అనిల్ లు సుమారు వందమందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి వైద్యంతోపాటు పలు సూచనలు సలహాలు చేశారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు సైతం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. గత కొన్నేళ్లుగా తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఎల్వి ప్రసాద్ కంటి వైద్య ఉచిత పరీక్ష కేంద్రం నిర్వహిస్తున్నామని పలువురికి ఉచితంగా ఆపరేషన్లు చేసి కంటూ చూపు కు సహకరించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నిర్వహకుడు సాంబశివ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రామ్మూర్తి కంటిరోగులు పాల్గొన్నారు.



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య నిపుణులు

# బి.కొత్తకోటలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**బి.కొత్తకోట, మేజర్న్యూస్ :** బి.కొత్తకోట నగర పంచాయతీలో సోమవారం బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో బి. కొత్తకోట పట్టణంలోని పోకనాటి వీధిలోబి.కొత్తకోట టౌన్ కన్వీనర్ బంగారు వెంకటరమణ, టౌన్ క్లస్టర్ ఇంఛార్జి కనకంటి ప్రసాద్, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీతోనేరాష్ట్రంఅభివృద్ధి చెందుతుందని, చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ చావిడి లోకేష్, టీడీపీ మాజీ మండల అధ్యక్షురాలు రాధా లక్ష్మి, టీడీపీ నాయకులు ఆలేటిపల్లి శ్రీనాథ్, కుడుం రంజిత్ కుమార్, దేవుడు నాగరాజు, గోవిందు, కమ్మల ఈశ్వరమ్మ, ఇందువతి, భాస్కర, రెడ్డెమ్మ, ఉత్తమ్మ, స్వాతి, రఘు, సోమశేఖర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో వైకాపా ప్రభుత్వం చెలగాటం

– తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ



**మదనపల్లె,మేజర్న్యూస్ :** నిరుద్యోగుల జీవితాలతో వైకాపా ప్రభుత్వం చెలగాటమాడు తోందని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెంటనే రాష్ట్రంలో జాబ్ క్యాలెండరు విడుదల చేయాలని తెలుగు యువత మదనపల్లినియోజకవర్గ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ డిమాండ్ చేశారు. రాజంపేట పార్లమెంట్ టిడిపి కార్యాలయం నందు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో నాదెండ్ల అరుణ్ తేజ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో యువత విద్యార్థులు తమ కష్టాలు ప్రభుత్వానికి తెలియచేయడానికి నిరసనలు చేయనీయకుండా అక్రమ కేసులు పెట్టి నిరుద్యోగుల జీవితాలతో ఆడు కొంటున్నార న్నారు.ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గుర్తుచేశారు.జగన్ రెడ్డి పాలనలో డ్రగ్స్ గంజాయి మాఫియాతో యువత భవిత నిరీవీర్యం చేశారని వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో యువతకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించక పోవడం వల్ల చాలా వరకు మత్తు పదార్థాలను బానిసలు చేశారని విమర్శించారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇలాగే కొనసాగితే యువత మనుగడకే ముప్పుగా మారుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ బావజాన్,గండికోట గణేష్, శ్రీరాములు,హోటల్ శంకర మరియు తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్న బాటలో జగనన్న పాలన

**నందలూరు మేజర్న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ఆడపూరు ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ గులాబ్ హుస్సేన్, టంగుటూరు మైనార్టీ నాయకులు షేక్ షావల్లి పేర్కొన్నారు. సోమవారం మండలం లోని ఆడపూరు గ్రామానికి చెందిన మైనార్టీలు ఇడుపులపాయలోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ ను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అదే స్ఫూర్తితో కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరింత చేరువగావాలంటీర్లను,సచివాలయాలనుఏర్పరిచిమంచిపాలన కొనసాగిస్తున్నారన్నారు. 2024ఎన్నికలలోమళీవైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రార్థనలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అక్బర్, షేక్ అబ్దుల్ లతీఫ్, షేక్ ఇబ్రహీం, షేక్ అహ్మద్, షేక్ కలీం, హరి, షేక్ లిల్లీ పాల్గొన్నారు.



ఇడుపులపాయలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద ప్రార్థన నిర్వహిస్తున్న ముస్లిం మైనార్టీలు

# వాలీబాల్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన మేధా విద్యార్థి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** యస్.జి.ఎఫ్.అండర్- 19 బాలుర విభాగంలో వాలీబాల్ఎంపిక లు తిరు పతి లో నిర్వహిం చారు.ఈ ఎంపికల్లో మైదు కూరు లోని మేధా జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ సి.ఈ.సి. మొదటి సం వత్సరం చదువుతున్న విద్యార్థి ఎ.సి.కె. వెంకటేష్ వాలీబాల్ లో జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ చెన్నంశెట్టి నరసింహులు కరస్పాండెంట్ చెన్నం శెట్టి సావిత్రి, కళాశాల వైస్ చైర్మన్ చెన్నం శెట్టి నరసింహ లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలప్రిన్సిపాల్ఫిజికల్డైరెక్టర్కు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** మండలంలోని 33కేవి ఎస్టేట్ ఫీడర్ నందు లైన్ మరమ్మతుల కారణంగా నేడు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డీఇ గురుమోహన్ రెడ్డి తెలిపారు. స్థానిక గండిరోడ్డు, ఇమామ్ నగర్, బిడాలమిట్ట, శ్రీరామనగర్, పుల్లయ్యతోట, రాజారెడ్డినగర్, చింతలమడుగుపల్లి, నేలవరంతాండా, బొల్లగొండిచెరువు తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని గుర్తించి స్థానిక వినియోగదారులు, రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు జేఈ ఎస్.చంద్రశేఖర్ చెప్పారు. ఫీడర్లలో మరమ్మతుల కారణంగా మంగళవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, రైతులు, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిభందనలు ఖచ్చితంగా పాటించాలని వేంపల్లె సీఐ ఎస్.కె.చాంద్ బాషా సూచించారు. సోమవారం ఎస్సై తిరుపాల్ నాయక్, సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పై సమీక్షించారు. అనంతరం దుకాణదారులు, వాహనదా రులకు పలు సూచనలుచేశారు.సీఐ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ సమస్యలపై దృష్టిసారించామని,ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలపరాదన్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న చిట్వేల్



**చిట్వేలి మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లాచిట్వేలి మండలం ఇటీవల జరిగిన క్రీడా పోటీలలో అద్భుత పోరాటనీ ప్రదర్శించి ప్రైవేట్ పబ్లిక్ పాఠశాలలు చిట్వేలి ప్రతిష్టను ఇనుమండింప చేశాయి చిట్వేలి మండలంలో రాష్ట స్థాయి14బాల, బాలికల కబడ్డీ పోటీల నిర్వహణ చిట్వేలిలో ప్రరిస్తాత్మాకంగా నిర్వహించనున్నట్లు రాష్ట వ్యాయామ తనిఖీ అధికారి భానుమూర్తి రాజు పేర్కొన్నారు. చిట్వేలిలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యా యులు పురుషోత్తమ రెడ్డి ఏంఈఓ కోదండ నాయుడుతో కలసి వున్నాత పాఠశాలలో అన్నమయ్య జిల్లా లోని వ్యాయామ ఉపాధ్యాయులతో సన్నద్దత సమావేశంలో పాల్గొన్నారు.ఈ నెల 18,19,20 తేదీలలో పోటీలను గొప్పగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని కోరారు.ఎస్ జి ఎఫ్ ఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి వసంత, వీరాంజన పాల్గొన్నారు.

# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522

# మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థికంగా ఎదగడానికి టైలరింగ్ ఎంతో దోహదపడుతుందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు రాయచోటిఎమ్మెల్యేగడికోటశ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండలంలోని స్థానిక ఎంపీడీఓ సభాభవణంలో రూరల్ కింగ్ డమ్ దెవలప్ ఆర్గనైజేషన్ వారి సౌజన్యం తో ఎం.పి.పి. మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి రెడ్డెయ్యల అధ్యక్షతన నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ ల శిక్షణకార్యక్రమంలోభాగంగా 50 శాతం సబ్సిడీతో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉన్నారని, అందులో భాగంగా టైలరింగ్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్న మహిళలకు ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.10 వేలు నగదును మహిళల ఖాతాలల్లో వేయడం జరుగుతోంద న్నారు. లక్కిరెడ్డిపల్లి కు చెందిన శ్రీ కనక దుర్గ లేడీస్ టైలర్స్ షాప్ వారు టైలరింగ్ పై 3 నెలలు ఉచితంగా శిక్షణ యివ్వడం జరుగుతోందని మహిళలు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకుని సబ్సిడీతో అందిస్తున్న కుట్టుమిషన్లను ఉపయోగించుకోవాలన్నారు.శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు పొందిన వారికి టైలరింగ్ సర్టిఫికెట్ అందించడం జరుగుతుంద న్నారు. కుట్టు మిషన్ సర్టిఫికెట్ ఉన్న అర్హులైన ప్రతి మహిళ కూడా జగనన్న ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.10 వేలు నగదును కూడా వారి ఖాతాల్లోకి జమ చేస్తున్నారనే విషయం ఆయన గుర్తు చేశారు.అనంతరం మహిళలకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.రూరల్ కింగ్ డమ్ దెవలప్ ఆర్గనైజేషన్ వారు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ సుదర్శన్ రెడ్డిని దుశ్యాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, సర్పంచులు రమణయ్య, వెంకటనారాయణ రెడ్డి,జే సి ఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, ఉప సర్పంచ్లు రాజారెడ్డి ,సంజీవరెడ్డి, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆనందంగా దీపావళి పండుగను నిర్వహించుకోవాలి



**పులివెందుల అర్బన్ మేజర్న్యూస్ :** రానున్న దీపావళిపండుగనుపురస్కరిం చు కొని పులివెందుల పట్టణ ప్రజలు ఆనం దంగా ఆహ్లాదకరంగా నిర్వహిం చుకోవా లని పులివెందుల అర్బన్సీఐరాజు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూదీపావళిపండుగను పురస్కరించుకొని ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు అదేవిధంగా సాయంకాల సమయాన బాణసంచార పేల్చేటువంటి సమయాలలో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని, అదేవిధంగా ప్రత్యేకించి బానసంచార దుకాణదారులు లైసెన్సు కలిగిన వారు మాత్రమే అమ్మకాలు నిర్వహించాలని, ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా బాణ సంచార దుకాణాలు ఏర్పాటు చేయరాదని, ప్రభుత్వం నిర్ణయించిన స్థలాల్లో మాత్రమే టపాసులస్టాళ్లనుఅనుమతి కలిగిన వారు ఏర్పాట్లు చేసుకోవాలని అదేవిధంగా అగ్నిమాపక సిబ్బంది ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని వాటిలో భాగంగానీటిని నిలువ ఉంచుకోవడం, విక్రయ శాలల మధ్య దూరం ఉండేలా చర్యలు చేపట్టాలని, ధరల పట్టికలను బహిరంగ పరచాలని, పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య చర్యలు తప్పక నిర్వహించాలని, వీటన్నిటిని పాటించడం ద్వారానే ప్రమాదాలు జరగకుండా అరికట్టవచ్చునని తెలియజేశారు

సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి

# సత్తా చాటిన మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఊటీ-నీలగిరిలో అన్నా స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 4 వ తేది రైజింగ్ గోజు కరాటే స్కూల్ గ్రాండ్ మాస్టర్ రెన్షి.ఎస్.ఆండ్రూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి ఓకినావా గోజు-ర్యు ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2023 నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మలేషియాకు చెందిన మహాగురు సోకే సర్ కె.అనంతన్ విచ్చేశారు.అంతర్జాతీయ స్థాయిలో ఊటీలో జరిగిన ఒకినావా గూజూరియో ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీలలో మదనపల్లె యూత్ కరాటేఅండ్‌స్పోర్ట్స్అసోసియేషన్ విద్యార్థులు సత్తచాటి బంగారు పతకాలు సాధించారని మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్,యూత్ కరాటే క్లబ్ జనరల్ సెక్రెటరీ,చీఫ్ఇన్‌స్పెక్టర్ఎం.మణిసాయి వెల్లడించారు. విద్యార్థులనుఅభినందిస్తూ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలోవివరాలనువెల్లడించారు.37 సంవత్సరాలుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కరాటేలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నా మదనపల్లె యూత్‌కరాటేఅండ్‌స్పోర్ట్స్ అసోసి యేషన్ విద్యార్థులు ఊటీలో జరిగిన అంతర్జాతీయ పోటీలలో తమ సత్తా చాటి మహా గురు సోకే సర్ కె.అనంతన్ సార్ మలేషియా వారి చేతుల మీదుగా మెడల్స్ ప్రశంస పత్రాలు అందుకున్నారని వెల్లడించారు.యూత్ కరాటే క్లబ్ విద్యార్థులకు కటా పోటీ విభాగంలో 11 మందికి గోల్డ్ మెడల్,7 మందికి సిల్వర్ మెడల్,3 మందికి బ్రాంజ్ మెడల్ పతకాలను లభించాయన్నారు . ఊటీలో జరిగిన కరాటే పోటీలలో ఆంధ్ర, తెలంగాణ కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, సిమ్లా,నేపాల్ తదితర దేశాల కరాటే మాస్టర్లు,కరాటే విద్యార్థులుఅధికసంఖ్యలోపాల్గొన్నారు.మహాగురు సోకే సర్ కె.అనంతన్ మదనపల్లె యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులుడాక్టర్ఏ.ఆర్.సురేష్,కోచ్ఎం.మణి సాయిలనుప్రత్యేకంగాఅభినంది ంచడం ఆనందదా యకమన్నారు.కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులనుపలువురుపట్టణప్రముఖులు అభినందించారు.




# మైనర్ బాలికలకు వివాహాలు చేస్తే చర్యలు తప్పవు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** గ్రామాలలో మైనర్ బాలికలకు వివాహాలు చేస్తే చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పేద అల్లికలు చదువులకు దూరంగా ఉంటూ అతి చిన్న వయసులోనే వివాహాలు చేసి వారి ప్రాణాలకే ముప్పు తెస్తున్నారని అన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు అయినంతవరకు వివాహాలు చేయకూడదన్నారు. బడి మానేసిన కౌమారదశ పిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని ప్రతి ఆడపిల్ల చదువుకొని మంచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె పిల్లలకు సూచించారు.చదువుకి పేదరికం అడ్డుకాదని ప్రభుత్వం అన్ని వసతి గృహాలు ఏర్పాటు చేసిందని బాలికలు బాగా చదువుకొని మంచి భవిష్యత్తు పొందాలన్నారు.ఈకార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయురాలు జగన్మోహిని దేవి ఉపాధ్యాయులు అంగన్వాడి సూపర్వైజర్లు విద్యార్థులు పాల్గొన్నారు



విద్యార్థులతో బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ చేయిస్తున్న సిడిపిఓ పద్మావతి

## అన్ని వర్గాలకు సమన్వయంతో కమిటీలు

### పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మీ నరసింహులు..



**రాజుపాళెం మేజర్‌న్యూస్ :** బిజెపి పార్టీలో అన్ని సామాజిక వర్గాలకు సమన్వయంతో మండల కమిటీలను ప్రొద్దుటూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసినట్లు రాజుపాళెం బిజెపి మండల అధ్యక్షులు గోపు లక్ష్మీనరసింహులు తెలిపారుబిజెపి పార్టీ రాజుపాళెం మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సింగం మల్లేశ్వరమ్మ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా రామనాధుల శేఖర్‌మండలఓబిసిఅధ్యక్షులుగా ఏ. హనుమంతు మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులుగామహమ్మద్‌రఫీమండలయువమోర్చాఅధ్యక్షులుగాటి రఘురామిరెడ్డి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులుగా పందిటి, దేవరాజ్ మండల ఎస్టిమోర్చాఅధ్యక్షులుగాఈ. నాగరాజును ఎంపిక చేయడం జరిగిందన్నారు

## మొదలీయార్లుకు కుల ధృవీకరణ పత్రాలు వితరణ



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం నందు నియోజకవర్గంలో ఉన్న వంద కుటుంబాల మొదలీయార్ కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలను సోమవారం రైల్వే కోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అందజేశారు. గతంలో ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఇవ్వకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి సమస్యను పలువురు తీసుకురాగా వెంటనే సీఎం జగన్మోహన్ రెడ్డి దగ్గరికి సమస్యలను తీసుకెళ్లారు. వారికి నేడు బీసీ-డి కింద కులధ్రువీకరణ పత్రాలనుఅందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జడ్పీ టీసీ పాలెం కోట రత్నమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నారాయణమ్మ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మహాశివునికి నాగాభరణం వితరణ



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన మహా శివునికి చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చంద్రమాకులపల్లి పంచాయితీ ఎల్ ఆర్ భయలు కు చెందిన మల్లికార్జున నాయుడు, ప్రజ్వల దంపతులు స్వామి వారికి సుమారు రూ 80 వేల విలువ కలిగిన వెండి నాగాభరణం వితరణ చేశారు. సోమవారం మల్లికార్జున నాయుడు దంపతులు నాగాభరణాన్ని కొండ చైర్మన్ కె.ఆర్ మల్ రెడ్డి, ఈవో రమణకు అందజేశారు. చైర్మన్, ఈఓ దాతల పేరిట ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున లు శాస్త్రోత్తంగా స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, సహస్రనామార్చన నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. దాతలు మల్లయ్య కొండ ఈ స్థాయిలో అభివృద్ధి చెందడం పై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కృషిని ప్రశంసలతో ముంచెత్తారు.

## ప్రభుత్వాల ప్రశంసల కోసం నివాసాలున్న ఇల్లు కూల్చడం చట్ట విరుద్ధం

### - సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయ ఎదుట, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ కార్యదర్శి ఎన్.భైరప్రసాద్ ఆధ్వర్యంలో నేటికీ 15 సంవత్సరాల కిందట ఏర్పడిన కామ్రేడ్ గుంటూరు బాపనయ్య కాలనీ ప్రజల ఇల్లు అక్రమంగా శనివారం కూల్చినందుకు నిరసనగా శాంతియుత నిరసన ధర్నానిర్వహిం చారు. ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ.సత్తార్, బి.ఎస్.పి. బద్వేలు నియోజవర్గ ఇన్చార్జి సోద్దల పెంచలయ్య పాల్గొని మద్దతు తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... పోరుమామిళ్ల మండలం, రంగ సముద్రం గ్రామ పంచాయతీ పరిది లోని రెవిన్యూ స్థలం సర్వేనెంబర్ 12 63 లోని 54 ఎకరాలలో 244 మంది నిరుపేదలు గుడిసెలు వేసు కొని నేటికీ 15 సంవత్స రాలు దాటిందని, వారి కష్టార్జితంతో, కూడబెట్టు కున్న డబ్బులతో 2023 నాటికి చిన్నచిన్న రేకుల షెడ్లు వరకు అభివృద్ధి చేస్తున్నారని, వీరు ఎక్కువమంది ఉపాధి కోసం వలస కార్మికులుగా బయట ప్రాంతాలకు వెళ్లి , మూడు నెలలకు, ఆరు నెలలకు ఒక్క మారు ఇంటికి వస్తారని, మూడు నెలలు ఇక్కడే ఉండి మళ్లీ ఉపాధికి వెళ్తారని తెలిపారు. గతంలో పోరుమామిళ్ల మండలం పనిచేసి వెళ్లిన ఐదు మంది తాసిల్దారులకు పట్టాల కొరకు, పక్కా బిల్డింగుల కొరకు, కనీస మౌలిక సౌకర్యాలు కొరకు అర్జీలు ఇచ్చి ఉన్నారని, ఎంపీలకు ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు అర్జీలు ఇచ్చి ఉన్నారని, ఇప్పటివరకు ప్రభుత్వ సౌకర్యాలు ఏ ఒక్కటి ప్రభుత్వం నుంచి అందడం లేదని తెలిపారు. ప్రభుత్వాల పాలకుల ప్రశంసల కోసం తాపత్రయ పడే ఉన్నతాధికారులు పేదల ఇండ్లు కూల్చడం ఆక్షేపనీయమన్నారు. పేదల ఇల్లు కూల్చిన ఏ ప్రభుత్వమైనా ప్రజా తీర్పుతో కచ్చాప పడాల్సిన పరిస్థితివస్తుందనివారు హెచ్చరించారు. ఏ ప్రభుత్వమైనా పేదల అభివృద్ధి విస్మరించి, పేదల ఇల్లు కూల్చితేపతనంతప్పదుఅన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పోరుమాళ మండల కార్యదర్శి ఎన్.భైరవ ప్రసాద్, గౌసియా బేగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు దాసరి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ బాషా, టౌన్ అధ్యక్షుడు రఫీ లక్ష్మయ్య లక్ష్మయ్య వందమంది కార్యకర్తలు,పాల్గొన్నారు. ఈ విషయమై పోరుమామిళ్ల మండల తహసిల్దార్ గంగయ్య ను వివరణ కోరగా నిజమైన అర్హులైన ఇల్లు లేని పేదవారు ఉంటే తమ దృష్టికి వస్తే జిల్లా కలెక్టర్ తో సంప్రదించి న్యాయం చేస్తామన్నారు అలా కాకుండా ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ రేకుల ఇల్లు షెడ్లు నిర్మిస్తేచట్టపరమైనచర్యలు తీసుకుంటామన్నారు

## నవంబర్ 8న జిల్లా విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలఆధ్వర్యంలో నవంబర్ 8న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న విద్యాసంస్థలు బంద్ ని జయప్రదం చేయాలని ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి, నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక పోరుమామిళ్ళ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బంద్ పోస్టర్స్ ని వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవిమాట్లాడుతూకడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తోందని వారు తెలిపారు. చదువుకున్న యువత ఉపాధి అవకాశాలు లేక విదేశాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ నష్టాల్లో వుందని సాకు చూపుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేసేందుకు శరవేగంగా అడుగులు వెస్తుందన్నారు. కరోనా సమయంలో కార్పోరేట్ కంపెనీలు నష్టాల్లో వున్నాయని వాటి అప్పులను మాఫీ చేసిన బీజేపీ ప్రభుత్వంవిశాఖఉక్కుపరిశ్రమను మాత్రం ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు ముందుకు వేయడం దుర్మార్గమన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ నవంబరు 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ కు వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చాయని వారు తెలిపారు. కావున జిల్లాలోని విద్యార్థులు, విద్యావేత్తలు, విద్యాసంస్థల యాజమాన్యాలు, రాజకీయ పార్టీలు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాలుఅందరూనవంబర్8న జరగనున్న విద్యాసంస్థల బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జనార్ధన్, కరిష్మా ,వీర కుమారి ,మహాలక్ష్మి, గీత తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 8వ తేదీ విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** కడప ఉక్కు పరిశ్రమకు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని విశాఖ ఉక్కును పరిరక్షించాలని, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీ జరిగే రాష్ట్రవ్యాప్త కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని మైదుకూరు పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు రాహుల్ మాట్లాడుతూరాష్ట్రంలో ముగ్గురు మంత్రులు మూడు శంకుస్థాపనలు నాలుగు పునాదులు వేశారు కానీ కడప ఉక్కు పరిస్థితి అలాగే ఉంది,2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కౌగిలిలో ఒదిగి 2018 తరువాత ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చుకోలేకపోయి పార్లమెంటులో చేసిన దానికి విలువ లేదని బిజెపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె వద్ద 2018 సెప్టెంబర్ 27వ తేదీన 18 వేల కోట్ల అంచనా వ్యయంతో మూడు మిలియన్ టన్నుల సామర్థ్యంతో రాయలసీమ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. నిధులు కేటాయించలేదు. ఆయన అధికారం కోల్పోయారు. అధికారం చేజిక్కించుకున్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 డిసెంబర్ 23వ తేదీన జమ్మలమడుగు సమీపంలో ఆంధ్రప్రదేశ్ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ పేరుతో ఉక్కు శ్రీ పరిశ్రమకు శంకుస్థాపన చేసి పునాదిరాయి వేసి, నాలుగోసారి ఫిబ్రవరి 15, 2023న శంకుస్థాపన చేశారు. నిధులు కేటాయించకుండా మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ఉత్తుత్తి హామీలు ఇచ్చారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని దండు కట్టి మోసం చేస్తున్న పాలకులపై దండయాత్ర చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఎవరోవస్తారు ఏదో చేస్తారు అనుకుంటే పొరపాటే మనం మన హక్కుల కోసం పోరాడే సాధించుకుందాం. 8న జరిగే కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ జయప్రదం చేద్దాం అని నినదించారు ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు అభిరామ్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విశాలాక్షి సమేత సోమేశ్వరు విగ్రహాల ఏర్పాటు : ముందుకొచ్చిన ధార్మికవేత్తలు

**వల్లూరు మేజర్ న్యూస్ :** పుష్పగిరి మహాక్షేత్రంలో ములపాక గ్రామం వద్ద ఉన్న పాడుబడిన దేవాలయాలలో కాశీలో వలె శ్రీ విశాలాక్షి సమేత సోమేశ్వరుని విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు స్థానిక ప్రజలతో పాటు ప్రముఖ ధార్మికవేత్తలు ముందుకు రావడం జరిగిందని జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు విజయ భట్టార్ తెలిపారు. పుష్పగిరి క్షేత్రం వద్ద ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాతిగాంచిన (పాడుబడి వున్న) అతి పురాతన దేవాలయాలను పునరుద్ధరించుకొని ధర్మాన్ని నలుమూలల వ్యాప్తి చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషించదగ్గ విషయం అన్నారు, ఈ పుష్పగిరి క్షేత్రాన్ని దర్శించడం వలన కాశిని దర్శించుకున్నంత పుణ్యమని శాస్త్ర,పురాణ, ఇతిహాసాలలో చెప్పబడి ఉందని విజయ్ బట్టర్ తెలిపారు. పుష్పగిరి గిరి ప్రదక్షిణ పునః ప్రారంభకులు సట్టి భారవి ఆధ్వర్యంలో స్థానికుల సహకారంతో ఈ విగ్రహ ప్రతిష్టలు త్వరలోనే చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేన సభ్యులు సత్యనారాయణ గాంధీ, జగన్మోహన్ రెడ్డి, బసిరెడ్డి, వరప్రసాద్, హరి ప్రసాద్, బాలకృష్ణ, మరియు జిల్లా అర్చక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# మాదిగలపై దాడి చేసిన నల్లబోతుల నర్సయ్యను అరెస్టు చేయాలి

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు ఆంజనేయులు



బాబు జగజీవన్ రావు విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** దళితుడైన మాదిగ శివశంకర్ పై దాడిచేసిన నల్లబోతుల నర్సయ్య అతని అనుచరుల మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత మరియు ప్రజాసంఘాల డిమాండు. చేశారు సోమవారంమైలవరం మండలం ఎం కంబాలదిన్నె గ్రామంలోవెలసిన కలియుగదైవం శ్రీ దండు మారెమ్మతల్లి ఆలయ అభవృద్ధి కమిటీ ట్రెజరర్ మాదిగ శివశంకర్ పై దాడిచేసిన నల్లబోతుల నర్సయ్య మరియు అతని అనుచరుల పై యస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గరున్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం ముందు బాధితుడు మాదిగ శివ శంకర్ తో కలసి దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఆనంతరం యస్సీ ఎస్టీ విజిలెన్స్ మంటరింగ్ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతు యం కంబాలదిన్నె లో వెలసిన కలియుగదైవం శ్రీ దండు మారెమ్మతల్లి ఆలయఅభివృద్ధి కమిటీ ట్రెజరర్ అయిన శివశంకర్ ఆలయ ప్రాంగణంలోని గోడల మీద కొంతమంది అపరిచితులు రాసిన రాతలను తుడిచివేయుచుండగా నర్సయ్య మరియు అతని అనుచరులు శివశంకర్ ను కులంపేరుతో దూసించి దాడి చేయడం అనాగరికమని తక్షణమే వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.అనంతరం స్పందన కార్యకమంలో కడప ఎస్పీ కి పిర్యాదు చేసారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సంఘం నాయకులు పిక్కిలి పెద్ద కంబయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శ్రీమతి తుపాకుల పుల్లమ్మ, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకురాలు నాగస్వరం గోవిందమ్మ, నాసారీ అరుణ తదితరులు పాల్గొన్నారు

# డ్వాక్రా మహిళలకు మునగ మొక్కలు పంపిణీ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మూడిండ్ల పల్లె గ్రామంలోని డ్వాక్రా మహిళలకు మునగ మొక్కలను పంపిణీ చేసిన ఉపాధిహామీఎపిడిఏపీ డి మైథిలి, గ్రామ సర్పంచ్ మంచాల రాజగోపాల్ రెడ్డి, ఏపీవో డాక్టర్ వసంత కుమార్ లు కలిసి పంపిణీ చేశారు. మూడిండ్లపల్లె గ్రామంలో మునగ నర్సరీ ఏర్పాటు చేశారు. సోమవారం ఆ నర్సరీ నుంచి ఐదువేల మొక్కలను పెంచడం జరిగిందని ఏపీ డి మైథిలి సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఏపీవో వసంత కుమార్ లు తెలిపారు. మూడిళ్లపల్లె గ్రామ డ్వాక్రా మహిళలకు మునగ మొక్కలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను బాగా పెంచి పోషించాలన్నారు.డ్వాక్రా మహిళలు ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక క్వారీని పరిశీలించిన టిడీపి నాయకుడు గంటా నరహరి




**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం బాలరాజు పల్లి లో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తవ్వుతూ ఆ ఇసుక కోసం అడవిని హిటాచిల ద్వారా ధ్వంసం చేసిన అంశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన టిడిపి నాయకులు గంటా నరహరి. అదేవిధంగా అక్రమంగా నడుపు తున్న ఇసుక క్వారీని పరిశీలించి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఇలాంటి దోపిడీలు ప్రతిరోజు జరుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని దీనిపై ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టి రాష్ట్రాన్ని దోపిడీ నుండి కాపాలనని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాజంపేట మండలం బ్రాహ్మణపల్లి ప్రాంతంలో రాయచోటి రోడ్డులో ఏర్పాటు చేసిన జగనన్న ఇంటి నిర్మాణాలను అక్కడ కనీసం మౌలిక వసతులు అయిన రోడ్డు, నీరు సౌకర్యం లేని అంశాలను పరిశీలించి విచారం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా జగనన్న కాలనీలలో 50 శాతం పైబడి ఇంటి గుణా రదు లు కూడా తీసుకోలేదని, అసలు రోడ్డు నీళ్లు కూడా లేకుండా కాలనీలను ఎలా పూర్తి చేస్తారని ఆయన నిలదీశారు.కనీస సౌకర్యాలు లేని జగనన్న కాలనీలను చూస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి అందరూ నవ్వి పోతారని ఎద్దేవా చేశారు.ఇకనైనా రాష్ట్ర ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో మండల టిడిపి అధ్యక్షులు గన్నే సుబ్బనర్సయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి కానీ జగనన్న కాలనీలను పరిశీలించిన గంటా నరహరి



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు పక్కా గృహాలు కట్టిస్తాం అన్న వైసిపి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు దగ్గర పడుతున్న అసంపూర్తిగానే ఉన్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానంలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని టిడిపి నేత గంటా నరహరి ఆరోపించారు. సోమవారం రాజంపేట పట్టణ శివారు ప్రాంతంలోని బ్రాహ్మణ పల్లి సమీపంలో ఉన్న జగనన్న కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలతో నవరత్నాల పేరుతో అధికారంలోకి వచ్చారన్నారు. పేదలకు ప్రభుత్వమే ఇంటి గృహాలు నిర్వహిస్తామని మాట ఇచ్చి తప్పరన్నారు.ఎలాంటి మౌలిక వసతులు లేకుండానే కాలనీలను పేదలకు ఇచ్చారని,ఇప్పటికీ ఆ గృహాలు 30 శాతం మాత్రమే పనులు పూర్తి అయ్యాయన్నారు. హామీలు ఇవ్వడమే తప్ప సీఎం జగన్ రెడ్డికి వాటిని నెరవేర్చే బాధ్యత లేదన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల ఇండ్లు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనను రాష్ట్ర ప్రజలు క్షుణ్ణంగా గమనించారని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య,బీసీనాయకుడు శ్రీరాములు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# బయటకి బిజెపి కండువా వేసుకొని లోపల వైసిపికి మద్దతా



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** బయటికి బీజేపీ కండువా వేసుకొని లోపల వైసీపీకి మద్దతు తెలిపిన వ్యక్తివి నువ్వు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ని విమర్శించే స్థాయి నీది కాదంటూ బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ఎ వి సుబ్బారెడ్డి పై అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ అధ్యక్షులు నిర్మల్ కుమార్ మండిపడ్డారు. బిజెపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 29వ తారీఖున సుబ్బారెడ్డిని పార్టీ సస్పెండ్ చేస్తే బిజెపి నాయకుడినని ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్ర అధ్యక్షురాలిపై విమర్శలు చేయడం హాస్యాస్పదం అని ఎద్దేవా చేసారు. గత మూడు సంవత్సరాలుగా బిజెపి నాయకులనుబూతులుతిడుతూ పార్టీని అప్రదిస్టపాలు చేసి జిల్లాలో పార్టీ విలువలను తగ్గించిన వ్యక్తి సుబ్బారెడ్డి అని వారు అన్నారు. పార్టీ లో ఉన్నప్పుడు ప్రధాని నరేంద్ర మోడీని, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ని పొగిడిన సుబ్బారెడ్డిని ఈ రోజు పార్టీ సస్పెండ్ చేయగానే ఈ విదంగా నిందలు వేయడం మంచిది కాదని వారన్నారు. వీలైతే మీ పై ఉన్న ఆరోపణలను తొలగించుకొనే ప్రయత్నం చేయాలంటూ హితవు పలికారు.ఇప్పటికే జిల్లాలో పార్టీకి సుబ్బారెడ్డి వల్ల చాలా నష్టం జరిగిందని, తను వచ్చిన మూడు సంవత్సరాలలో పార్టీ అభ్యున్నతి కొరకు ఏమి చేసాడో చెప్పాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే రాబోవు రోజుల్లో తీవ్రమైన పరిణామాలు ఎదురుకొక తప్పదని పట్టణ అధ్యక్షులు నిర్మల్ కుమార్ ఎ వి సుబ్బారెడ్డిని హెచ్చరిం చారు.ఈ సమావేశంలో రాష్ట్ర మేధావుల విభాగపు సభ్యుడు డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు రేపన్న శివప్రసాద్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైవే రోడ్డుకు పూజ కార్యక్రమం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో రాజీవ్ నగర్ వద్ద హైవే నుండి వెంకట్ రెడ్డిపల్లి గ్రామం వరకు ,డిఎంఎఫ్ నిధుల ద్వారా 20 లక్షల రూపాయల వ్యాయంతో నూతనంగా నిర్మించబోయే ఫార్మేషన్ కొరకు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,జిల్లా కో ఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా,ఓజీ శ్రీనివాసులురెడ్డి,బజాజ్ రవి,సర్పంచ్ హరికృష్ణ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,శివయ్య,రమణ, జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ, ఎక్స్ జడ్పీటీసీ రాజేశ్వరమ్మ,పట్టణ అధ్యక్షుడు రమేష్,ఎంపీటీసీ మహేష్ రెడ్డి, కరీముల్లా,రెడ్డయ్య,తదితరులు పాల్గొన్నారు.



# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

## అర్జీలపై సానుకూలంగా స్పందించాలి – జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలపై సానుకూలంగా స్పందిస్తూ నిర్దేశిత గడువులోగా సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలులో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ తో పాటు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డిఆర్ఓ సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో ప్రయాసలకు కోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా ప్రధాన కేంద్రాలకు వస్తుంటారని అధికారులు ప్రజల సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి అధికారి స్పందన ద్వారా స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా చదివి అర్జీదారులకు అర్థమయ్యే విధంగా పరిష్కార నివేదిక పంపాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఎలోని దరఖాస్తులన్నింటినీ వేగంగా గడువులోగా పరిష్కరించి ఏ ఒక్క దరఖాస్తు కూడా బియాండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శివయ్య, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులను గ్లోబల్ స్టూడెంట్‌గా తీర్చిదిద్దండి

– ప్రాంతీయ విద్యా సంచాలకులు మార్తాల వెంకట కృష్ణారెడ్డి

– జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

**కడప, మేజర్‌న్యూస్ :** ఫౌండేషన్ లిటరసీ న్యూమారసి లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ సూపర్వైజర్లు కు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీ, కడప నందు ప్రారంభించారు. ఈ శిక్షణ ప్రారంభ కార్యక్రమం కి ప్రాంతీయ పథక సంచాలకులు, జిల్లా విద్యా శాఖ అధికారి,జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ఐ.సి. డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మీ ముఖ్య అతిదులుగా విచ్చేసి శిక్షణలో పాల్గొన్న జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ప్రాంతీయ పథక సంచాలకులు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడు నుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సు గల పిల్లలు అందరూ తప్పకుండా చదవడం, రాయడం,– చతుర్విధ ప్రక్రియలను చేయగలిగేలా చేయడం ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. కావున శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని మీరు మండల స్థాయిలో జరిగే శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్‌కి మిగిలిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం అమలు అయ్యే విధంగా చేయాలి అని తెలియజేశారు. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, జ్ఞానం తోపాటులోకజ్ఞానం పెంపొందించే దిశగా ,భయము కన్నాభకిభావాలుమిన్నగాఉండే విధంగా విద్యా బోధన జరగాలని తద్వారా నైతిక విలువలు పెంపొందించి నిజ జీవితంలో ఉన్నత స్థానాలు చేరుకుంటారని ఆయన అన్నారు అదేవిధంగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు శిక్షణను పొంది నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈశిక్షణాకార్యక్రమానికిపర్యవేక్షకు రాలిగా అకాడమీక్ మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి, రామాంజనేయ రెడ్డి, విజయ లక్ష్మి, కీ రిసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గీతాశ్రమం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి ,గంగాదేవిల సంతాప సభ

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ గాంధీ రోడ్ లోని శ్రీ గీతాశ్రమం అభివృద్ధికి, విద్యాభివృద్ధికి మళయాళస్వామి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ శనివారపు భాస్కర్ రెడ్డి సేవలుఎనలేనివని అవధాని నరాల రామారెడ్డి తెలిపారు.. సోమవారం స్థానిక శ్రీ గీతా ఆశ్రమం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ శనివారపు భాస్కర్ రెడ్డి, గంగాదేవి దంపతుల సంతాప సభ నిర్వహించి, ఆ దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమం లోనివిద్యాసంస్థల నూతన భవన సముదాయాల నిర్మాణానికి కృషి చేశారన్నారు. వ్యాపార వేత్త సీవీ.సుబ్బారావు మాట్లాడుతూ ఆశ్రమ పూర్వ పీఠాధిపతి ఆదేశానుసారం ఆశ్రమ అభివృద్ధికి అహర్నిషలు పాటుపడ్డారన్నారు. ఆశ్రమంలోని శారదా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సురేష్ బాబు రెడ్డి మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి జీవించి ఉన్నప్పుడే ఆశ్రమంలో డిఈడి, బిఈడి కళాశాలలను పునరుద్ధరించడానికి ప్రయత్నించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎడ్, డిఎడ్‌కళాశాల ప్రిన్సిపాల్ లు డాక్టర్ ధనరాజ్, డాక్టర్ నల్లం నాగేశ్వరరావు, శ్రీకృష్ణ ఓరియంటల్ హైస్కూల్ హెచ్‌ఎం సుదీర్



కుమార్, ఎలిమెంటరి పాఠశాల హెచ్‌ఎంరాజేశ్వరమ్మ, వేదవ్యాస డిగ్రీకళాశాల కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆశ్రమంలోనివిద్యాసంస్థల బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఐ భిక్షాటన

– బిక్షాటనతోనైనా పాలకులకు కనువిప్పు కావాలి

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, కార్యదర్శి శివరామకృష్ణదేవరా తెలిపారు. సోమవారం సుండుపల్లి మండల సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో జోలే పట్టి భిక్షాటన నిర్వహించారు. ప్రజల చేత భిక్షాటన చేసినటువంటి నగదును జిల్లా కలెక్టర్ కి అందజేస్తామని ఈ నగదు రాష్ట్ర ఖజానాకు చేర్పించి ఇప్పటికైనా సుండుపల్లె మండల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి మండలాన్ని ఆదుకోవాలని బిక్షాటన నిర్వహించారు. గత ప్రభుత్వంలో సుండుపల్లి మండలంలో సుమారు 263 పల్లెలకు తాగు నీటిని అందించాలని రోళ్ల మడుగు నీటి పథకాన్ని ప్రారంభించి 35% శాతం పనులు పూర్తి చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల దాహార్తిని తీర్చేటువంటి పథకాన్ని గాలికి వదిలేశారని తెలియపరిచారు. జరికోన ప్రాజెక్టు నిండుకుండలా ఉన్నప్పటికీ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా రైతాంగాన్ని ఆదుకోవడంలో భాగంగా కాలువలకు నిధులు మంజూరు చేయడంలో విఫలమవుతున్నారని.. విదేశాల పైన ఆధారపడిన సుండుపల్లె మండలానికి ఇప్పటికైనా కాలువలు నిధులు మంజూరు చేసి రైతన్నను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సుండుపల్లె నుండి రాయవరం పించా డబల్ రోడ్డు మంజూరు చేయాలని.. సరైన రోడ్డు సౌకర్యం లేక అనేకమంది ప్రాణాలు పోగొట్టుకొని వందల మంది క్షతగాత్రులై కుటుంబాలను కోల్పోయి అనాథులుగా బిక్కుబిక్కుమంటున్నారని.. అందులో భాగంగానే 50 వేల జనాభా కలిగిన సుండుపల్లె మండల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక అనేకమంది పేదలు వైద్యం అందించుకోలేక కార్పొరేట్ వైద్యం తీసుకోలేక వందల మంది మరణిస్తున్నారని.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్,నియోజకవర్గకార్యదర్శి శివరామ కృష్ణదేవరా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగమల రంగారెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు రెడ్డి శేఖర్, ఏఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఆఫ్రిద్, అఖిల భారత యువజన సమాఖ్య మండల నాయకులు అరుణ్ అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించపోతే సమ్మెబాట

– ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల హెచ్చరిక

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించపోతే సమ్మె తప్పదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ (అనుబంధం) నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారంమదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు వర్రి సురేష్ కుమార్,నాగరాజులు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించిన మెడల 20వ తారీకు నుండి సమ్మెబాట పడతామని తెలియబరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘం నందు కార్మికుల సమస్యలపై గతంలో అనేక మార్లు విన్నపాలు విన్నవించడం జరిగిందని, కానీ పెండింగ్ సమస్యలు పరిష్కారం కానందున,15 రోజుల్లో సమస్యలు పరిష్కారం కానిచో మేము సమ్మె చేయగలమని తెలియజేస్తున్నామన్నారు. ఎన్నోమార్లు మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సనుకి పారిశుద్ధ కార్మికులు పడుతున్న సమస్యలు ఎన్నో విధాలుగా సమర్పిం చడం జరిగిందన్నారు. ఇంత వరకు,ఎ స్బీఐ కాలనీ,నీరుగట్టువారిపల్లి,మస్టర్ రూములు



ఏర్పాటుచేయమనిఅనేకమార్లు విన్నవించా మన్నారు. డైలీ వేజెస్ కార్మికుల 45 రోజులు పెండింగు వేతనాలు ఇవ్వాలని పలుదఫాలు ధర్నాలు, ఆందోళన కార్యక్ర మాలు చేసిన డైలీ వేజెస్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అంతేకాకుండా తోపుడు బండ్లు ఇవ్వాలని పలుమార్లు ఎన్నోసార్లు చెప్పినా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. పారిశుధ్య కార్మికులకు విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని,మదనపల్లి మున్సిపాలిటీలో కౌన్సిల్ ఆమోదం జరిగిన ఇంత వరకు జరగాల్సిన మున్సిపల్ కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ కూడా అందలేని పరిస్థితి నెలకొందన్నారు. మా సమస్యలు 20వ తేదీ లోపల సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మెబాట పడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధు,శంకర్ ప్రసాద్, లోకేష్, పుష్ప,సలీమాబీ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జనసేన మండల కన్వీనర్ సాయినాథ్..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని చౌడసముద్రంఎస్సీ కాలనీలో ఒక దళిత నిరుపేద వృద్ధ దంపతులు (70) నివసించేవారు వారిలో ఒకరు అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబానికి దాదాపుగా 5 నెలలుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జనసేన పార్టీ ములకలచెరువు మండల కన్వీనర్ పోతుల సాయినాథ్ సహాయం అందజేశారు. సోమవారం దంపతులలో వృద్ధుడు మరణించిన విషయం తెలుసుకున్న సాయినాథ్ మరొకసారి ఆయన దాతృత్వాన్నినిరూపించుకున్నాడు. ఆయనఅంతిమ సంస్కారానికి 3000/– రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, ఎమ్మార్పీఎస్‌నాయకులు తిరుపాలు ,శివ శివకుమార్ పాల్గొన్నారు.

## పాము కాటేసి మహిళా రైతుకు తీవ్ర అస్వస్థత



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** పాము కాటేసి ఓ మహిళా రైతు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన తంబళ్లపల్లె మండలంలో జరిగింది. ఇందుకు సంబందించి బాధితురాలి కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని ముద్దలదొడ్డికి చెందిన బలరాంరెడ్డి భార్య ధనలక్ష్మి (46) సోమవారం ఊరికి సమీపంలోని తన వ్యసాయ పొలం వద్దకు టిఫిన్ తీసుకుని వెలుతుండగా దారిలో విష సర్పం కాటేసింది. దీంతో ఆమె తీవ్ర అశ్వస్థతకు గురైంది. గమనించిన కుటుంబీకులు వెంటనే ఆమెను తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో అక్కడి నుంచి మదనపల్లె జిల్లా అస్పత్రికి తరలించగా వారు వైద్యం అందించి మేరుగయినా వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మ హత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన ఆదివారం రాత్రి పెద్దమండ్యం మండలంలో జరిగింది. ఇందుకు సంబందించి పెద్దమండెం ఎస్ఐ రామాంజ నేయులు కథనం మేరకు వివరాలు మండలంలోని వెలిగల్లు పంచాయతీ గురికివాండ్లపల్లికి చెందిన ప్రసాద్(31) కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపం చెందాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన ప్రసాద్ ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మ హత్యాయత్నంకు పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి అతడిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతిరుయాకు వెళ్లాలని సూచించడం తిరుపతికి తీసుకెళ్లారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్..

**కమలాపురం మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుకని తల్లిస్తున్న రెండు ట్రాక్టర్లనుసోమవారం సీజ్ చేశామని కమలాపురం ఎస్ఐ హృషికేశవరెడ్డి తెలిపారు, సీఐ రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు అక్రమ ఇసుక రవాణా పై తనిఖీలు చేస్తున్నామన్నారు, మండలంలో ఎక్కడ గాని ఇసుక క్వారీ లేదన్నారు, ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణాకు ఉపయోగించే టాక్టర్లను సీజ్ చేయడమే కాకుండా యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు..

